K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 208, పేజీలు - 09
ఆదివారం, అక్టోబర్ 29, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## పదును తగ్గిన
# కేసీఆర్ ఉపన్యాసాలు



- డిఫెన్స్ కామెంట్స్ దేనికి సంకేతం.?
- పసలేని ఉపన్యాసాలు - క్యాడర్ లో గూడు కట్టుకుంటున్న ఆందోళన
- పిట్ట కథలు పంచ్ డైలాగులేవి.? - డిపెన్స్ కామెంట్లతో బెదిరింపులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మాటతో మాయ చేసే లీడర్లలో ముందు వరుసలో ఉంటారు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. 2001లో తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు గళమే కేసీఆర్ బలం. ఆయన మాట్లాడితే వినాలనుకునే వారు లక్షల మంది ఉన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సబ్బండ వర్గాలను తన మాటలతోనే ఏకటాటిపైకి తీసుకు వచ్చారు గులాబీ బాస్. స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత కూడా 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తన మాటలతోనే ఓటర్లను మెస్మరైజ్ చేయగలిగారు. విపక్షాలను చీల్చి చెండాడి ఒక్క రోజులోనే ఓటర్లను తనవైపు తిప్పుకోవడంలో కేసీఆర్ దిట్ట. ఆ ధీమాతోనే ఈసారి ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు మొదట కేసీఆర్ తమ నియోజకవర్గాల్లో సభలు పెట్టాలని ఆహ్వానించారు. కానీ, ఇప్పుడు కేసీఆర్ ఎందుకు వస్తున్నారు అని బాధపడుతున్నారు. దీనికి కారణం ఆయన మాటలో పదును తగ్గడమే.

ప్రజలను మెస్మరైజ్ చేసే స్పీచ్ ఇప్పటి వరకు ఒక్క సభలో కూడా కనిపించలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలు సైతం ఎందుకిలా మాట్లాడుతున్నారని ఆశ్చర్యపోతున్నారు. మొన్నటి వరకు కేసీఆర్ స్పీచ్ కోసం గంటల తరబడి వేచిచూసే ప్రజలు కూడా సభ మధ్యలోనే వెళ్లిపోవడం కనిపిస్తోంది.

### పిట్ట కథలు, పంచ్ డైలాగ్‌లు లేకుండానే

కేసీఆర్ తెలంగాణలో ఇప్పటికే తొలి విడత ఏడు సభలు, మలి విడత ఆరు సభలు నిర్వహించారు. కానీ తొలి విడత సభల్లోనే ఆయన స్పీచ్ చప్పగా సాగింది. దీంతో రెండో విడత అయినా జోరు పెంచుతారు, ఓటర్లను ఆకట్టుకుంటారని నేతలు భావించారు. కానీ సభల సంఖ్య పెరిగింది తప్ప స్పీచ్‌లో వాడి పెరగలేదు. గతంలో ఎక్కడ సభ పెట్టిన కేసీఆర్ పిట్ట కథలు, పంచ్ డైలాగ్స్‌తో సభికుల్లో జోష్ తెచ్చేవారు. మధ్య మధ్యతో తనదైన శైలిలో వ్యాఖ్యలు చేసేవారు. కానీ ఇప్పుడు అవేవీ కానరావడం లేదు.

6లో

## అధికారంలోకి రాగానే
# రెండు గంటల్లో కులగణన

- రాహుల్ గాంధీ సంచలన హామీ



**ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఆ లోపు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి దేశవ్యాప్తంగా కుల గణనకు మద్దతుగా ప్రచారం చేస్తోంది. తాము అధికారంలోకి వస్తే కుల సర్వే చేపడతామి ఇండియా కూటమి పార్టీలు హామీ ఇస్తున్నాయి. ఇదే క్రమంలో ఛత్తీస్ ఘడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తాము అధికారంలోకి రాగానే రెండు గంటల్లో కుల గణన చేపడతామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తమ పార్టీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిస్తే రెండు గంటల్లో కుల గణనను నిర్వహిస్తుందని ప్రకటించారు. అలాగే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో కూడా గెలవబోతున్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లోని ప్రతి ఒక్కరికీ కిండర్ గార్టెన్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను అందిస్తామన్నారు. రాష్ట్రంలో 2018లో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ చేసిన మూడు పెద్ద వాగ్దానాలు, అలాగే ఎన్నికల్లో గెలిచిన వెంటనే వాటిని ఎలా నెరవేర్చారో ఓటర్లకు గుర్తు చేస్తూ రాహుల్ గాంధీ ఇవాళ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. బియ్యం సేకరణ గురించి మాట్లాడుతూ రేపు ఇది కాంగ్రెస్‌కు పెద్ద విజయంగా మారుతుందన్నారు. కుల గణనతో పాటు పేద,

6లో

## మేడిగడ్డ పిల్లర్ కుంగడంపై
# రాష్ట్రానికి కేంద్రం లేఖ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజ్ సంబంధించి కేంద్రం రాష్ట్రానికి మరో లేఖ రాసింది. బ్యారేజ్ లోని 20 పిల్లర్ కొద్ది రోజులు క్రితం కుంగింది. ఇందుకు సంబంధించే కేంద్రం లేఖ రాసింది. ఘటనపై తాము కోరిన సమాచారం వెంటనే ఇవ్వాలని జాతీయ డ్యామ్ సెక్యూరిటీ అథారిటీ లేఖలో పేర్కొంది. నేటిలోగా వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈనెల 23 నుంచి 26 వరకు కేంద్ర కమిటీ ప్రాజెక్టును సందర్శించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కొంత సమాచారం ఇవ్వగా మరికొన్ని వివరాలు ఇవ్వకపోవడంతో మరోసారి లేఖ రాసినట్లు తెలిసింది. మొత్తం 20 అంశాల సమాచారాన్ని కేంద్రం కోరింది. కాగా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 3 అంశాల వివరాలు మాత్రమే ఇచ్చిందని కేంద్ర అధికారులు తెలిపారు. నేటి లోగా ఇవ్వకుంటే ప్రాజెక్టుకు

6లో

## టీడీపీ పోటీపై
# కాసాని క్లారిటీ

- చంద్రబాబుతో కాసాని జ్ఞానేశ్వర్ ములాఖత్
- తెలంగాణలో పోటీపై క్లారిటీ ఇచ్చిం కాసాని
- ఏపీలో కంటే తెలంగాణలోనే బెస్ట్ అన్న కాసాని
- నేడు నారా లోకేష్‌తో కీలక సమావేశం

6లో



## చంద్రబాబును చంపేస్తామని
# బాహాటంగానే చెబుతున్నారు

- కక్షతోనే అరెస్ట్ చేశారన్న లోకేశ్



**రాజమండ్రి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబును వ్యక్తిగత కక్షతోనే వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. రాజమండ్రి జైలులో శనివారం చంద్రబాబుతో ములాఖత్ అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వ్యక్తిగత కక్ష సాధింపులు ప్రత్యక్షంగా చూస్తున్నామని అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి 50 రోజులు పూర్తైందని, ఆయన ఏ తప్పూ చేయకపోయినా కక్షతోనే అరెస్ట్ చేయించి ప్రజల మధ్యకు రానీయకుండా కుట్ర పన్నారని ఆరోపించారు. 'రాజకీయ ప్రత్యర్థులు ఓడిపోయేందుకు కష్టపడడం సహజమే. కానీ చంద్రబాబు చనిపోవాలి. ఆయన్ను చంపేస్తామని బాహాటంగానే వైసీపీ నేతలు చెబుతున్నారు.' అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. రాజమండ్రి జైలులో చంద్రబాబుతో నారా లోకేశ్, భువనేశ్వర్ తో పాటు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ములాఖత్ అయ్యారు.

### ఆధారాలు చూపాలని సవాల్

కేసుతో ఎలాంటి సంబంధం లేని నా తల్లిని కూడా జైలుకు పంపిస్తామని మంత్రి రోజా వ్యాఖ్యానించారన్న లోకేశ్, స్కిల్, ఫైబర్ నెట్ కేసులో ఆధారాలుంటే చూపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

6లో

## దమ్ముంటే కర్ణాటకకు రా...
# మేమేంటో చూపిస్తాం

- కేసీఆర్‌కు డీకే శివకుమార్ ఛాలెంజ్

- కేసీఆర్‌కు సవాల్ విసిరిన డీకే శివకుమార్
- వస్తానంటే బస్సు ఏర్పాటు చేస్తానన్న డీకే
- తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా



**వికారాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శివకుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా వికారాబాద్ నియోజవర్గం పరిగి లో రెండో విడత బస్సు యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. పదేళ్లయినా కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదన్నారు. తాము కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చామని స్పష్టం చేశారు. కానీ పదేళ్లయినా కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీలను అమలు చేశామని.. గృహజ్యోతి ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు.

6లో

## కేసీఆర్ అంటే నమ్మకం..
# కాంగ్రెస్ అంటే బూటకం

- బీఆర్ఎస్ సెంచరీ ఖాయమన్న మంత్రి హరీష్ రావు

- ఢిల్లీ అహంకారం కావాలా? తెలంగాణ ఆత్మగౌరవం కావాలా? అన్న హరీశ్ రావు
- డీకే శివకుమార్ ఏ ముఖం పెట్టుకొని ప్రచారం చేస్తారని నిలదీత
- అదిలాబాద్ టిక్కెట్ ఎంతకు అమ్మారో కాంగ్రెస్ వారే చెబుతున్నారన్న హరీశ్ రావు
- ఓటుకు నోటు దొంగల చేతిలో రాష్ట్రాన్ని పెడతారా? అని ప్రశ్న



**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందని మంత్రి హరీష్ రావు తెలిపారు. కేసీఆర్ అంటే ఓ నమ్మకమని, కాంగ్రెస్ అంటే ఓ బూటకమని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ లో నిర్వహించిన ప్రజాశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆరేనని, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి ఖిల్లాగా మారిందని అన్నారు. 'కేసీఆర్ చావు నోట్లోకి వెళ్లి ప్రత్యేక రాష్ట్రం తెచ్చారు. ఇంటింటికీ నల్లా నీరు, చెరువుల అభివృద్ధి, రైతుబంధు, దళిత బంధు వంటి పథకాలు తెచ్చాం. కాంగ్రెస్ లో కుర్చీల

6లో

## రాష్ట్రంలో తగ్గుతోన్న
# ఉష్ణోగ్రతలు

- జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నైరుతి రుతుపవనాలు దేశం నుంచి వెళ్లిపోవడంతో చలి తీవ్ర పెరుగుతోన్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఈశాన్య, ఉత్తర దిశ నుంచి చలి గాలులు వీస్తున్నాయని వీటి ప్రభావంతో రాష్ట్రంలో చలి పెరుగుతోందని పేర్కొంది. గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుతోన్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో టెంపరేచర్లు మరింత తగ్గుతాయని వాతావరణ అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత

6లో

# టీడీపీ-జనసేన పొత్తులో కీలక స్టెప్

- మూడ్రోజుల పాటు సమన్వయ సమావేశాలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన కలిసి పోటీలోకి దిగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పొత్తులపై రెండు పార్టీలు అధికారిక ప్రకటన చేయగా పరస్పర సమన్వయంతో ముందుకెళ్తున్నాయి. కలిసి సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు ఎలా ముందుకెళ్లాలనే విషయంపై చర్చించుకుంటున్నారు. ఇటీవల రాజమండ్రిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భేటీ అయ్యారు. టీడీపీ-జనసేన మధ్య జరిగిన తొలి సమన్వయ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. జగన్

6లో



## వలస నేతలను నమ్మి
# బోర్లాపడిన టీ బీజేపీ

ఆలస్యంగానైనా అధిష్టానం గ్రహించేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతాపార్టీ నికార్సయిన, నిజమైన కార్యకర్తలు, సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే కార్యడర్ ఉన్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది బీజేపీనే. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా బీజేపీ సిద్ధాంతాన్ని నమ్ముకుని పనిచేసే లక్షలాది క్యాడర్ ఉన్న పార్టీ. నరేంద్రమోదీ ప్రధాని అయ్యే ముంద వరకు ఈ సిద్దాంతానికే పార్టీ కట్టుబడి ఉంది. గెలుపు ఓటములు, అధికార, ప్రతిపక్ష హోదాతో సంబంధం లేకుండా ఏ సిద్ధాంతమైతే

6లో

# మంథని ఎమ్మెల్యే సీటు వైపు.

## విద్యార్థి నాయకుని చూపు

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని కి చెందిన ఉన్నత విద్యావంతుడైన విద్యార్థి నాయకుడైన బీసీ కమ్యూనిటీ నుంచి మంథని ఎమ్మెల్యేగా ఈసారి పోటీ చేయనున్నట్లు తెలియ వచ్చింది రాబోయే ఒకటి రెండు రోజుల్లో ఆయన ప్రకటించే అవకాశం ఉన్నట్లు మాకు ఉన్న సమాచారం మేరకు తెలిసింది ఈ విద్యార్థి నాయకుడు గతంలో మంథని విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసిన నాయకుడు రాజకీయాల్లో కూడా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని వారి ద్వారానే రాష్ట్రం.దేశం బాగుపడుతుందని అంటున్నట్లు సమాచారం. మంథని ప్రాంతంలో రాబోయే ఎన్నికల్లో స్వచ్ఛమైన ఎలాంటి అవినీతి లేని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగాలన్నదే రాజకీయాల్లో పెను మార్పులు తీసుకురావాలన్నదే అన్ని రంగాల్లో మంథనిని అభివృద్ధి చేయాలన్నదే తన ఆశయమ ని సన్నిహితుల దగ్గర చెప్పినట్లు సమాచారం.ఈ విద్యార్థి యువకునికి మేధావుల చదువుకున్న యువత సపోర్టు ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ మంథని ఎమ్మెల్యే ఎలక్షన్లో ఈ విద్యార్థి నాయకుడు పోటీ చేసినట్లయితే యువత చూపు రాజకీయాల వైపు మళ్ళినట్లేనని మంథనిలో రాబోయే రోజుల్లో యువ నాయకత్వానికి బాటలు వేసినట్లు అవుతుందని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు

# కాంగ్రెస్ పార్టీ లో చేరికల పర్వం

**బి ఆర్ ఎస్ పార్టీకి షాక్ ల మీద షాక్ లు**

**ముత్తారం మండలం లో బి ఆర్ ఎస్ పార్టీ ఖాళీ.**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజక వర్గం ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ వార్డు సభ్యులు నాంసాని విజయ సదయ్య. గొర్ల శ్రీనివాస్ యాదవ్. సామ శంకర్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ లో చేరిక. కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ చొప్పరి సదానందం సీనియర్ నాయకులు అడవి శ్రీరాంపూర్ గ్రామ వార్డు సభ్యులు. సీనియర్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. కమన్ పూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి బీఆర్ఎస్ పార్టీలో చేరగా మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువా కప్పి భీఆర్ ఎస్ పార్టీ లోకి పార్టీలోకి ఆహ్వానించారు.

# బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

**కాటారం లో బారీగా చేరుతున్న కాంగ్రెస్%శీ%శ్రేణులు**

**బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హార్, కాటారం, మహదేవ పూర్, మహముత్తారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా కాటారం మండలం చింతకాని మాజీ సర్పంచ్ వావిల్ల సమ్మక్క సారయ్య, మహముత్తారం మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వావిల్ల మురళి భార్య హేమలత, కాటారం, గారేపల్లి కి చెందిన మహిళలు, నాయకులు, యువకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. కాటారం లోని అయ్యప్ప స్వామి ఫంక్షన్ హాల్ లో లో మంథని భీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తు. ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, ఖాయమని వారు తెలిపారు. వారితోపాటు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభ్యర్థి ప్రకటన విషయంలో జాప్యం..!!

**- రెండో జాబితాలోనూ ప్రకటించని వైరా అభ్యర్థి**

**- నిరాశ చెందుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ కేడర్**

**- వైరా సీటు కాంగ్రెస్ కి దక్కకపోతే ఓటమి తప్పదంటున్న ప్రజలు**




జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) వైరా నియోజకవర్గం అభ్యర్థి ప్రకటన మరోమారు వాయిదా పడింది మొదటి జాబితాలో వస్తుందనుకుంటే రాకపాయే అంతా అంచనాలు వేసినట్టుగా రెండో జాబితాలోనైనా అభ్యర్థిత్వ ప్రకటన వెలువడుతుందనుకుంటే దాంట్లో కూడా పార్టీకి మొండి చేతినే చూపించింది. ఇక మూడో జాబితాలోనైనా పేరు ఉంటుందా.? లేక ఉండదా.? ఇది వైరా అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వ ఆశావాదుల్లో నెలకొన్న నరాలు తెగేటంత ఉత్కంఠత. వైరా అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం చోటు చేసుకుంటున్న పరిణామాలు. నియోజకవర్గ ప్రజలు ఆచర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారితో పాటు దరఖాస్తులు చేసుకోని వారు కూడా అభ్యర్థిత్వంపై గంపెడు ఆశలు పెట్టుకుంటూ గత కొద్ది రోజులుగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆశావాదుల సంఖ్య పెద్ద మొత్తంలో ఉండటం వల్ల అభ్యర్థిత్వ ఎంపిక కూడా పార్టీ అధిష్టానానికి తలనొప్పిగానే మారింది. ఈ పరిణామాల మధ్య తొలి జాబితాలోనే అభ్యర్థిత్వ ప్రకటన రాకపోవచ్చనేది కూడా ఆశావాదులతో పాటు పలువురు భావించారు. చివరికి ఆరు నూరైనా..నూరు ఆరైన రెండో జాబితాలో అభ్యర్థిత్వం కచ్చితంగా వెలుబడుతుందని ఆశిస్తూ వచ్చారు. కానీ దీనికి కూడా దిక్కు మొక్కు లేకుండా పోయింది. దీంతో ఆశావాదుల ఆశలపై చల్ల నీళ్లకు బదులు వేడి నీళ్లు పోసిన విధంగా పరిస్థితులు మారాయి. ఎన్నికల సమయం రోజురోజుకు దగ్గర పడుతుండటంతో అభ్యర్థిత్వంపై ప్రకటన రాకపోవడం పట్ల వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ప్రకటన ఎలాగో వస్తుంది..కానీ అది సత్వరమే ప్రకటిస్తే బాగుండేది కదా అంటున్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల మధ్యకు ఎలా వెళ్లాలి.. అధికార పక్షానికి ధీటుగా ఎలా నిలవాలి అంటూ బాహటంగానే ప్రశ్నిస్తూ అభ్యర్థులు మండిపడుతున్నారు. వైరా సీటు కాంగ్రెస్ పార్టీకి కేటాఇంచకపోతే. కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తప్పదని ప్రజలు చర్చించుకుంటున్నారు..

# సిపిఐ వైరా నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం..!!

**- విజయవంతం చేయాలని గుండె పిన్ని వెంకటేశ్వర్లు పిలుపు..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ) వైరా నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం 30-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలకేంద్రంలో జరుగుతుందని, పార్టీ, ప్రజా సంఘాల బాధ్యులు సభ్యులు, సానుభూతిపరులు పాల్గొనవలసిందిగా సిపిఐ పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు ఈ సమావేశానికి పాల్గొను నాయకులు, సిపిఐ జాతీయ సమితిసభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి. పోటు ప్రసాద్, సిపిఐ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి. ఎస్కె షాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు. దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్.మహ్మద్ మౌలానా, తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, వైరా నియోజకవర్గ కన్వీనర్.ఎర్ర బాబు, కొత్తగూడెం జిల్లా కార్యవర్గసభ్యులు. చంద్రా నరేంద్ర కుమార్, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గసభ్యులు. రావి శివ రామకృష్ణ, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గసభ్యులు. జాగర్లమూడి రంజిత్ కుమార్, తదితరులు పాల్గొంటారు కావున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు..

# మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్ గా ఇనుముల సతీష్.



మంథని (ప్రశ్న న్యూస్ ) అసెంబ్లీ ఎన్నికల మీడియా మంథని డివిజన్ కన్వీనర్ గా ఇనుముల సతీష్ ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు మంథని లో ఎఐసిసి కార్యదర్శి,ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామకం ఉత్తర్వులు అందించారు.

మంథని డివిజన్ లోని మంథని, రామగిరి, ముత్తారం,కమాన్ పూర్ మండలాల్లో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి గాను అవసరమైన మీడియా సహకారాన్ని తీసుకొని కృషి చేయాలని కోరారు.కాగా తన నియామకానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు,జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ కు,యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబుకు,మీడియా సోదరులకు,మంథని డివిజన్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఇనుముల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

కాగా నూతనంగా మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్ గా నియమితులయిన ఇనుముల సతీష్ ను మంథని ఎంపిపి కొండ శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ప్రచార కమిటీ కన్వీనర్ వొడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు నూకల బానయ్యా, బూడిద శంకర్ గోటికార్ కిషన్,కుదుదుల వెంకన్న,అయిలి శ్రీనివాస్,ఎల్లంకి వంశీలతో పాటు ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు.

# మంథని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం నాయకులు



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మానిఫేస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు శని వారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మంథని డివిజన్ అధ్యక్షుడు పార్వతి కిరణ్, ఉపాధ్యక్షుడు బాసాని తిరుపతి, మండల అధ్యక్షుడు తుండ్ల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గం, కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో ఉన్న మున్నూరు కాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాణంతో వినతి పత్రం అందించమని తెలిపారు.

### మున్నూరు కాపుల న్యాయమైన కోరికలు

1. సుదీర్ఘ కాలంగా మేము కోరుకుంటున్నా మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి 5000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలి.
2. కోకా పేటలో మున్నూరు కాపులకు ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమి 5 కోట్ల రూపాయలు నిధులు ఏ విధంగా సరిపోవడం లేదని జనాభా ప్రాతిపాదికన దానిని 10 కోట్లు కేటాయించాలని కొరుతున్నాము.
3. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో ప్రతి జిల్లాకేంద్రంలో మున్నూరు కాపుకమ్యూనిటీ భవనం, విద్యార్థి హాస్టల్ భననం నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలాన్ని, 2 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి.
4.ప్రతి నియోజకవర్గం హెడ్ క్వార్టర్లో మున్నూరు కాపు సంఘ భవనానికి ఒక ఎకరం భూమి కేటాయించాలి.
5. ప్రతి మండలంలో మున్నూరు కాపు సంఘ భవనానికి ఒక ఎకరం భూమి కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం నాయకులు ఐలి ప్రసాద్, ఇనుముల సతీష్ ,కుదుదల వెంకన్న .ఐలి శ్రీనివాస్, కూర కోటేష్, చేమంతుల ఓదెల్, లైసెట్టి రాజు ,ఆకుల శ్రీనివాస్, కౌంటర్ రమేష్ ,ఓదెలు,మీసాల రాజు, గూడెపు శ్రీనివాస్ ,ముప్పిడి సురేష్, రమేష్, తోట పాపయ్య, శ్రీనివాస్, కూర శంకర్, దుబాసి రవీందర్ ,తోట మధు,చట్లపల్లి సంతోష్, పాల్గొన్నారు.

# మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు ఎదురు దెబ్బ

**ఒకేరోజు బి ఆర్ ఎస్ లో చేరిన ఇద్దరు ఎంపిటిసిలు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్కు ఎదురు దెబ్బ తగులుతుంది. ప్రతినిత్యం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. శనివారం ఒకే రోజు చిన్న శంకరంపేట మండలానికి చెందిన ఇద్దరు ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు శివకుమార్ తోపాటు గజ గట్లపల్లికి చెందిన ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్ గౌడ్ మెదక్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరితోపాటు మాందాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రవి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యాదగిరి తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరం పేట మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆలోచన విధానం గొప్పది ,

**జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ రాజర్షి షా.**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )కలెక్టర్ కార్యాలయం లో శనివారం జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమా శాఖ అధ్వర్యంలోనిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహర్షి వాల్మీకి అలోచన విదనం గొప్పదని ,మహర్షి వాల్మీకి సమాజానికి విలువైన గ్రంథాలూ అందించారని , మహర్షి వాల్మీకి కృషి,పట్టుదలకు నిదర్శనం అని ,మానవ సమాజానికి విలువైన కుటుంబ వ్యవస్థ నిర్మాణానికి ప్రముఖ పాత్ర వహించారు అని తెలియజేస్తూ,చిత్ర పటానికి పూలమాల తో నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.శంకర్ ,సహాయ అభివృద్ధి అధికారి మంగా నాగరాజు గౌడ్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర సేవల సిబ్బంది - పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా..!!

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి, దానిని వినియోగించదల్చిన వివిధ శాఖలు విద్యుత్,అగ్నిమాపక ,రవాణా, %దీూచీూ%, రైల్వే , వైద్యా, వంటి అత్యవసర శాఖలు నవంబర్ 7 వ తేదీ లోపు నిర్ణీత ఫారం-12(డి) భర్తీ చేసి సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో కలెక్టర్ శనివారం అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 80 సంవత్సరాల వయస్సు పైబడిన సీనియర్ సిటిజన్లకు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు, కోవిడ్ పాజిటివ్ కలిగిన వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు ఉందన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. అయితే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుపడని వారు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకుంటే బాగుంటుందని సూచించారు. నవంబర్ 7 వ తేదీ లోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12 (డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి నుండి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుండి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఒకసారి పోస్టల్



బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం ఇవ్వరని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారి , అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కష్టపడ్డ నాయకులకు సరైన గుర్తింపు లేదు

**నర్సాపూర్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తా..!!**

**టీపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్**

**టీపిసిసి అధికారం ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గంలో కంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆవుల రాజి రెడ్డి ఎంపిక చేయడంపై టీపిసిసి ఉపాధ్యక్షులు మెదక్ పార్లమెంట్ ఇన్చార్జ్ గాలి అనిల్ కుమార్ టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి అసమ్మతి వ్యక్తం చేసినారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో దిగేందుకు దరఖాస్తు చేసుకున్న అంజనేయులు గౌడ్,రవీందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ ను చివరి క్షణంలో ఆవుల రాజిరెడ్డికి టికెట్ ప్రకటించడంతో అసంతృప్తికి గురయ్యారు. నర్సాపూర్ టికెట్లను మూడు రోజుల్లోగా పునరాలోచన చేసి బీసీ నాయకులకు ఎవరికైన ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లేనియెడల రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తామని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించి టికెట్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షులు సుజాత నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్ వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి హత్నూర మండలం అధ్యక్షులు క్రిష్ణ ముధిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,సత్యం యుత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మణిదీప్ కౌల్చారం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు దర్జారాజు , కౌల్చారం మండలం యువజన మాజీ అధ్యక్షుడు పుల్లబోయిన దుర్గేష్ నాయకులు అనుబంధ సంఘా నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు

# కాంగ్రెస్కు ఓటేస్తే కష్టాల పాలవుతాం.

## మెదక్ బిఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి..!!

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ కి ఓటేస్తే కష్టాల పాలవుతామని, 11 సార్లు గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని మెదక్ టిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ మండల పరిధిలోని రాయన్ పల్లి, శివాయపల్లి, కొంటూర్ తదితర గ్రామాలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఏ పథకాన్ని ప్రవేశపెట్టాలన్న ఢిల్లీలో ఉన్న అధిష్టానం నిర్ణయించాల్సి ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మన అందరి నిర్ణయం మేరకే ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెడతారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అసైన్ భూములు అమ్మకం, కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తుందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం రు. రైతుబంధును రూ.5000 నుంచి రూ.8000 లకు పెంచనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గం ఓ ప్రయోగశాలగా మార్చిందని, పార్టీ సభ్యత్వం లేని వారికి టికెట్ ఇస్తుందని ఆరోపించారు.మైనం పల్లి హనుమంతు రావు కొట్లాటలు పెట్టడం మల్కాజ్ గిరి లో నడుస్తది కానీ మెదక్ నియోజకవర్గం లో కుదరదు అన్నారు. నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.మేము వచ్చి గొడవలు పెడతాం, కొట్లటలు పెడతాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. 20 ఏళ్ల నుండి మెదక్ ప్రజలతో నాకు అనుబంధం ఉందని, తాను ఎమ్మెల్యే అయినప్పటికిని ఎవరినీ ఇబ్బంది, నారాజ్ చేయలేదు అన్నారు.మెదక్ లో ఉన్న గ్రామాల పరిస్థితి మైనం పల్లి రోహిత్



తెలియదని,రూరల్ ఏరియాలో ఏ గ్రామాలు కూడా ఎక్కడ ఉన్నాయో అతనికి తెలియదన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి కి ఇక్కడ స్థితిగతులు తెలియకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు.మెదక్ అభివృద్ధి పరంపర కొనసాగాలంటే అందరూ నన్ను ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, ఎంపీపీ జమున జయరాం రెడ్డి, హవెలిఘన్పూర్ మెదక్ మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,అంజా గౌడ్, కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ,నాయకులు మాణిక్య రెడ్డి,కిష్టయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామాన ఘనంగా స్వాగతం

డప్పుల చప్పులు..మహిళల మంగళారతులు. గిరిజనుల సంప్రదాయ నృత్యాలు. బిఆర్ఎస్ కార్యకర్తల నినాదాలు. ఇవి మెదక్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి ఎన్నికల



ప్రచారంలో కనబడుతున్న దృశ్యాలు. శనివారం బి ఆర్ ఎస్ మెదక్ నియోజకవర్గం అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ మండల పరిధిలోని రాయన్ పల్లి, శివాయపల్లి, కొంటూర్, పాషాపూర్, తిమ్మా నగర్, వెంకటాపూర్, గుట్ట కింద పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి గ్రామాల్లోకి ఆహ్వానించారు. డప్పు చప్పులతో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహించారు. మల్కాపూర్ తండాలో పద్మాదేవేందర్ రెడ్డి గిరిజనులతో కలిసి వారి సంప్రదాయం ఆట ఆడారు. పలు గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ని ఆప్యాయంగా పలకరించి ఇంటికి తీసుకువెళ్లి ఆడబిడ్డగా భావించి కుంకుమ, పసుపు అందజేశారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి.

## అదనపు కలెక్టర్ రమేష్ (స్థానిక సంస్థలు)



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )ఓటు హక్కు వజ్రాయుధమని. ప్రజాస్వామ్యంలో మంచి నాయకుని ఎన్నుకునే బ్రహ్మాస్త్రమని. ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేష్ అన్నారు.మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌల్చారంలోని అంగడి బజార్లో శనివారం స్వీప్ మరియు సీ విజిల్ యాక్టివిటీస్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటుకు హక్కువినియోగంపైఅవగాహనకల్పిస్తున్నామన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.

అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు కేంద్ర బలగాలతో సమస్యాత్మక పోలికేంద్రాలున్న గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు.ఓటు హక్కు ప్రాధాన్యతపై నిర్వహించిన కళాజాత పలువురిని ఆకట్టుకుంది. అలాగే ఓటు హక్కు వినియోగంపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఐసిడిఎస్ పిడి బ్రహ్మాజీ, మండల ప్రత్యేక అధికారి నాగరాజ్, తాసిల్దార్ మమ్మద్ గఫర్ మియా, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, గిర్దావర్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, సిబ్బంది రాకేష్ గౌడ్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ సిటిజన్స్, డ్వాక్రా మహిళలు, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

# లింగంపల్లి కూరగాయల మార్కెట్లో అగ్ని ప్రమాదం

**- దాదాపు 4 షాపులు పూర్తిగా దగ్ధం**

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి కూరగాయల మార్కెట్ లో అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలియగానే హుటాహుటిన సంఘంటన స్థలానికి వెళ్లి పరిశీలించి, బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పి, పూర్తి భరోసా ను కల్పించిన ప్రభుత్వ విప్



ఆరెకపూడి గాంధీ, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వలన కూరగాయల షాపులు కాలిపోవడం చాలా బాధాకరమైన విషయం,ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ,ఎవరు అధైర్యపడకూడదని ,ధైర్యంగా ఉండలని బాధితులకు హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్ ,శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింత కింది రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, పద్మారావు ,కృష్ణ యాదవ్, ఖాజా పాషా, రవి యాదవ్, పవన్, ఫక్రుద్దీన్,అజిమ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శనలు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం తాండవ ఆర్ట్స్ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు మధుసూదన్ తన శిష్య బృందంచే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించాయి. అందులో భాగంగా తాండవ నృత్యకారి, శివాష్టకం, భామాకలాపం, జయదేవ అష్టపది, గజవదన బేడువే, శివరంజని తిల్లాన, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, ఆనంద తాండవం, జయము జయము లలితకలవానికి, దేవదేవం భజే, మరకత మణిమయ మొదలైన అంశాలను మధుసూదన్, అద్వైత, వైష్ణవి, సాత్విక, రిత్విక, శుక్లాచారి, సునీతలు ప్రదర్శించి మెప్పించారు.

# అంతులేని అభిమానం..!!

**- నరసాపురంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు.**





జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పడమటి నరసాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు లేళ్ళ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, జననేత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పొంగులేటి అభిమానులు కార్యకర్తలు పడమటి నరసాపురం గ్రామంలో బాణ సంచాలు కాల్చి భారీ కేకులు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపి చిన్న పెద్ద తేడా లేకుండా అంతులేని అభిమానం చూపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, రామ్ రెడ్డి, తెల్ల బోయిన నరసింహారావు, హరీష్, రవి, పవన్, సురేష్, మంగు తదితరులు పాల్గొన్నారు..

# మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి ఉత్సవం

**- ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మత సామరస్యానికి ప్రతీక గ్యార్వీ ఉత్సవం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ అన్నారు.

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో శనివారం జరిగిన గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్దనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా గ్యార్వి షరీఫ్ ను అందరూ,కలిసి సామరస్యంగా జరుపుకునే వేడుకని,ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవం ను భక్తి శ్రద్ధలతో,శాంతి యుతంగా జరుపుకోవాలని కోరారు.

ఈ మేరకు ముస్లిం సోదరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్,నర్సింహా సాగర్, రామరాజు, గణపతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల(ప్రశ్న న్యూస్) శాసనసభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. వచ్చే నవంబర్ 30వ తేదీన జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిర్వహణ సిబ్బందికి అక్టోబర్ 30,31 వ తేదీలలో ఆయా నియోజకవర్గ పరిధిలో సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు 2236 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం

మహేశ్వరం (ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి,భారీ ర్యాలీతో పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాల్ కు చేరుకున్న విద్యాశాఖ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి. పెద్ద ఎత్తున తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గానికి సేవ చేయటానికి బిఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని,అందరూ ఆశీర్వదించాలని కోరుకున్నారు.సబితమ్మ వెనుక ఉన్న బలగాన్ని చూసి మహేశ్వరం సీటు కోసం ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీలో చర్చిస్తున్నారు అంటేనే మన కార్యకర్తల,నాయకుల బలం తెలుస్తుందన్నారు.ప్రతి కుటుంబానికి కేసీఆర్ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరిందని,పార్టీలకతీతంగా సంక్షేమం కార్యక్రమాలు అందాయని పేర్కొన్నారు.30 రోజులు నా కోసం పని చేయండి ఆ తర్వాత మీ కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తానని అన్నారు.119 నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేస్తున్నారని భావించి ఓటు వేయాలని ఇటీవలే ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని ఆ దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త ముందుకు సాగాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కాబోతున్నారని,15 లక్షల కుటుంబాలకు దళిత బంధు అందిస్తామన్నారు.రైతు భీమా లాగా 93 లక్షల కుటుంబాలకు భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు.మహిళలకు 3 వేలు అందించనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులకు ఎకరాకు 10 వేలు,24 గంటల విద్యుత్,కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ పథకాలు,ఆసరా పెన్షన్లు ఇస్తుంటే రైతు బంధు అపామని కాంగ్రెస్ నాయకులు పిర్యాదు చేసారని,రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని రైతులకు 3 గంటల విద్యుత్ చాలని మరొక నేత పేర్కొన్నారన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.కేసీఆర్ గారు వస్తేనే మన ప్రాంతంలో మెట్రో పరుగులు పెడుతుందని,మెడికల్ కాలేజ్ వస్తుందని,మరో హైటెక్ సిటీగా మన ప్రాంతం మారబోతుందన్నారు.జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గములో ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.బూత్ స్థాయి నుండి పార్టీ బలంగా ఉందని,ఇంటింటి ప్రచారంతో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకెళ్లాలని కోరారు.మంత్రి సబితమ్మను ధీటుగా ఎదుర్కొనే నాయకులే ప్రతిపక్షాలకు దొరకటం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు కౌశిక్ రెడ్డి ,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలపై కుల సంఘాలు స్పెషల్ ఫోకస్

జగిత్యాల(ప్రశ్న న్యూస్) కుల సంఘాల సభ్యులు ఏ పార్టీ వాళ్లు పిలిచినా సరే అందరూ మూటగట్టుకుని వెళ్తున్నారు. ఆలయ అభివృద్ధి, ఆలయ నిర్మాణం, కుల సంఘ భవనాలు, ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలకు సాయం కోరుతున్నారు. దీంతో ఆయా పార్టీల నేతలు అడిగిన వారిని కాదనకుండా ఎంతో కొంత ఇస్తా మని మాట ఇచ్చేస్తున్నారు. మరికొందరు ముందుగానే డబ్బులు ఇస్తున్నారు. అధికార పార్టీ నేతలు ప్రభుత్వం నుంచి కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి కులాల వారీ గా ఇప్పటికీ కేటాయించారు. ఇతర పార్టీలు మాత్రం ఇప్పటికిప్పుడు కొంత డబ్బు సంఘాల ప్రతినిధుల చేతుల్లో పెడుతున్నారు. మరింత డబ్బు సమకూరుస్తామని భరోసా ఇస్తున్నారు. ఒకరిద్దరు ప్రతినిధులైతే సొంతంగా గుడులు నిర్మించి ఇస్తున్నారు. జిల్లాలో జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, నియోజకవర్గాలు ఉండగా జగిత్యాల జిల్లాలో ముందస్తుగా కుల సంఘాలను మచ్చిక చేసుకునేందుకు మూడు ప్రధాన పార్టీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో కుల సంఘాల నాయకులు యాక్టివయ్యారు. తమ ఊళ్లో తమ కుటుంబాలు, ఓటర్ల సంఖ్యను చూపెడుతూ ఎక్కువ మొత్తంలో సాయం తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

### భవనాలు, దేవాలయాల నిర్మాణాలు..

ఊరూరా దాదాపు అన్ని కులాలకు సంఘాలు ఉన్నా యి. కొన్ని కులాల్లో సంఘాలు యాక్టివ్‌గా ఉండగా, కొన్ని కులాల్లో సంఘాలు ఎన్నికల సమయంలో మాత్రమే యాక్టివ్ అవుతాయి. ఆయా కులాల్లో ప్రధాన పార్టీలకు సంబంధించి కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. గ్రామ, మండల స్థాయితో పాటు జిల్లా స్థాయి నాయకులు కూడా ఉంటారు. అయితే ఇప్పటికే చాలా గ్రామాల్లో కులాల వారీగా సంఘ భవనాలు నిర్మించుకున్నారు. ఇంకా కొన్ని చోట్ల భవనాలు నిర్మించుకోవలసి ఉంది. భవనాలు ఉన్న చోట భవనాలను విస్తరించడం, పై అంతస్తులు వేయడం వంటివి చేస్తుంటారు. అలాగే ఆయా కులాల కు కుల దేవతల ఆలయాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఆలయాలు ఉన్న చోట ప్రహరీ నిర్మాణం, కమ్యూనిటీ భవనం, ఇతర సౌకర్యాలు కల్పించుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. కుల దేవతలకు ఆలయాలు లేని చోట కొత్తగా ఆలయాలు నిర్మించుకునే ప్రయత్నం చేస్తారు. దాదాపు అన్ని కుల సంఘాలు యాక్టివయ్యాయి. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా మూడు ప్రధాన పార్టీల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు సమకూర్చుకునేందుకు రెడీ అయ్యాయి. ఇప్పటికే కొందరు రాజకీయ పార్టీల నేతలు కుల సంఘాల నేతలతో మాట్లాడి వారి కోరికల చిట్టా తీసుకున్నారు. ఇంటికొకరు కలిసి వస్తే ముఖ్య నాయకుల వద్దకు తీసుకువెళ్లి సాయం చేయిస్తామని గ్రామ, మండల స్థాయి నాయకులు వారికి వివరిస్తున్నారు.దీంతో ఇంటికొకరు జమై నేతల వద్దకు వెళు _న్నారు. భవనం, ఆలయాల నిర్మాణానికి సాయం చేయమని



కోరడం, సదరు నాయకుడు ఇప్పుడు ఎంత సాయం చేస్తాడో చెప్పి ఇచ్చి పంపడం, మిగితా సొమ్ము ఎన్నికల సమయంలోనో, గెలిచిన తరువాతనో ఇస్తామని భరోసా ఇస్తున్నారు. జగిత్యాల జిల్లాలో ఆయా పార్టీలు నాయకులు ఆలయాలు నిర్మాణం, మరమ్మతులు, పునర్నిర్మా ణం తదితర పనులకు ఎంత ఖర్చయినా తనే పెట్టుకుంటానంటూ హామీలు కురిపిస్తున్నారు.

# కూకుట్ పల్లి గడ్డ, బిఆరెఎస్ అడ్డ ఎమ్మెల్యే మాధవరం

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకుట్ పల్లి నియోజకవర్గంలో ప్రత్యర్థులు లేకుండా మొదటి నుంచి జాగ్రత్త పడుతూ, తనదైనశైలిలో మాధవరం దూసుకుపోతున్నారు.గడిచిన రెండు పర్యాయాలు ప్రజలు ఎదుర్కొంటున్న మౌళిక సమస్యలపై శంఖారావం ఊదారు.కూకుట్ పల్లి లోఉన్న తొమ్మిది డివిజన్లను అభివృద్ధే ధ్యేయంగా ఉదయంఆరు గంటలకే ప్రజలు కోసంతన కార్యాలయంలో దర్బార్ఏర్పాటు చేశారు.అనంతరం పొద్దుపోయే వరకు అన్ని డివిజన్లలో పర్యటిస్తూ స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే యుద్ధప్రాతిపదికన అధికారులతో సమీక్ష నిర్వహించి అక్కడిక్కడే పరిష్కరించేవారు.ఈ నేపధ్యంలో కూకుట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని గౌరవించడమేకాకుండా బస్తీల్లో కి, కాలనీలోకి వచ్చినప్పుడు ఘనస్వాగతం పలుకుతారు.కరోన సమయంలో తన సొంత నిధులతో ప్రజలకి ఎనలేని సేవ చేశారు.అలాగే ప్రభుత్వ పెద్దలతో చర్చించి వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనుడు ఎమ్మెల్యే మాధవరం.నిన్న కాంగ్రెస్ పార్టీ రెండోవిడిత జాబితా విడుదలతో అసమ్మతి సెగలు ఎగసి పడుతున్నాయి.ఈ నేపధ్యంలోఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్ది కూకుట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చాలా దారుణంగా తయారైంది.ఇప్పటికే టికెట్ స్థానికేతరులకు టికేట్లు అమ్ముకున్నారని నమ్ముకున్న నేతలు లోలోపల కుమ్ములాటలు చోటు చేసుకుంటున్నాయి.తాజాగా మూసపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్నాపాషా, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ కి బిఆరెఎస్ కండువా కప్పిన ఐటీ మున్సిపల్ శాఖమంత్రి కేటిఆర్.అనంతరం గులాబీ బాస్ సిఎం కేసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని, హైదరాబాద్ మహానగరంలో శాంతి భద్రతలు కాపాడటానికి పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.ముఖ్యంగా ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి సిఎం కేసిఆర్ కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు.కూకుట్ పల్లి నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాయంలో చోటు చేసుకుంది.అలాగే కృష్ణారావు ని మరోసారి ఎమ్మెల్యే గా గెలుపించుకోవడం మా బాధ్యత చున్నా పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలోఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్



గౌడ్, మూసపేట్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జగదీష్, రషీద్,ఎస్.నర్సింహా, శశాంక్,అన్నారు, అసిఫ్, షేర్, ఖాజా పాషా, సాజిద్,ఫయాజ్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బతికి ఉన్నంత కాలం నా జీవితం ప్రజాసేవకే అంకితం

## గరీబోళ్లలో ఆత్మస్థైర్యం నింపింది కాంగ్రెస్ పార్టీ

జగిత్యాల(ప్రశ్న న్యూస్) సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సారంపూర్ గ్రామంలోని పెంబట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు 200మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.ఏ ఆపద ఉన్నా అందుబాటులో ఉండి.. రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, అండగా నిలుస్తున్న జీవన్ రెడ్డికి ఓటువేసి, కాపాడుకోవాలని నాయకులు అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన రైతు రాయితీలు అన్నీ కొనసాగిస్తూ, రైతుబంధు ఎకరానికి రూ.15,000 ఇస్తాం. రైతుబంధు వద్దంటున్నామని కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు రైతుబంధు ఇయ్యాలె అని అంటున్నాం. 2019, 2020, 2021 2022 సంవత్సరాల్లో ఎప్పుడైనా నవంబర్ మాసంలో రైతుబంధు ఇచ్చారా. బీఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత ప్రాతిపదికన ఇల్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. నిజమైన అర్హులైన దళితులకు దళిత బంధు ఎందుకు ఇవ్వడం లేదు. 2022-23లో దళిత బంధు కోసం రూ.17700 కోట్లు బడ్జెట్లో కేటాయించి, ఒక్కరికి కూడా ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపానపోలేదు. 2023-24లో మరోమారు రూ.17700 కోట్లు బడ్జెట్లో కేటాయించి, మంజూరు కూడా చేయలేదు. దళితబంధు ఎంతమందికి ఇచ్చారో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. దళితబంధు ఇద్దామనే వరకు ఎన్నికలు వచ్చినయ్ అంటూ దళితులను మభ్య పెడుతున్నారు. నాలుగేళ్ల నుండి ఏం చేశారు. దళితబంధు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితబంధు ఇస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.ఐదేళ్ల నుండి అన్ని వర్గాల ప్రజలను మరిచి, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓట్లు అడిగే పరిస్థితి లేదని బీసీ బంధు, గృహలక్ష్మి తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన వేతభత్యాల మాదిరిగా పెన్షన్ రూ.2000 పెంచాలని ప్రతిపాదిస్తే మంత్రి కేటీఆర్ పెన్షన్ రూ. 2000



ఎక్కడి నుండి ఇస్తారంటూ ఎద్దేవా చేసి, కాంగ్రెస్ చూపిన బాటలో నడిచారు. తెలంగాణ రాష్ట్రం రూ.60వేల కోట్ల బడ్జెట్ 4లక్షల వరకు బడ్జెట్ పెరిగింది. తెలంగాణ రాష్ట్రం బడ్జెట్కు అనుగుణంగా పెన్షన్ రూ.4000 ఇస్తామన్న కాంగ్రెస్ హామీతో కేసీఆర్ మైండ్ బ్లాంక్ అయ్యింది. తాము కూడా పెన్షన్ ఏటా కొంత మొత్తం పెంచుతామంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు. 2014లో పీఎఫ్ ఉన్న బీడీ కార్మికులకు మాత్రమే పెన్షన్ ఇస్తున్నారు. 2014 తర్వాత పీఎఫ్ ఉన్న వారు బీడీ కార్మికులు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పీఎఫ్ ఉన్న బీడీ కార్మికులందరికీ రూ.4000 పెన్షన్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో బాలిక సంరక్షణ పథకం కింద దశల వారిగా రూ.2లక్షలు ఇచ్చిన పథకాన్ని రద్దు చేసి, కల్యాణ లక్ష్మి నేరుగా రూ.1లక్ష ఇవ్వడం ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కల్యాణలక్ష్మి రూ.1లక్షకు అదనంగా నవ వధువుకు తులం బంగారం కానుకగా ఇస్తామన్నారు. వయసుతో నిమిత్తం లేకుండ వివాహం అయిన ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామన్నారు. రేషన్ కార్డు ఇయ్యని ప్రభుత్వం ఉందా అంటే అది తెలంగాణ ప్రభుత్వమే కాంగ్రెస్ పాలనలో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు అందించినం. ఓటు వేయబోయే ముందు ప్రజలు ఆలోచించాలి.అండగా నిలిచి గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు..

# ప్రచారం సందర్భంగా ప్రత్యేక పూజలు



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మధుయాష్కీ గౌడ్ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత దిల్సుఖ్ నగర్ లోని సాయిబాబా, కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలు పెట్టడం జరిగింది. ఎల్బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే, అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్.

# అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య పోటీ

### కార్యకర్త తమ్ములందరికి అండగా వుంటాను

### బి ఆర్ ఎస్ బెదిరింపులకు వెనుకాడబోము



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలోని స్థానిక కమల నిలయంలో అర్పపల్లి గ్రామానికి చెందిన యువకులు సారంగాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, దులూరి వంశీ మరియు పెంబట్ల గ్రామాలకు చెందిన పలువురు యువకులు అదేవిధంగా జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు మహిళలు నరేంద్ర మోడీ గారి అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 150 మందికి పైగా పార్టీలో చీరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి మాట్లాడుతూ,బిజెపి పార్టీ అంటేనే వసుదైక కుటుంబమని ఇప్పటివరకు ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ కూడా మహిళలకు అవకాశం కల్పించలేదనీ. మొట్టమొదటిసారిగా భారతీయ జనతా పార్టీ వల్ల ఈ మహిళ ఆడబిడ్డ కి ఆ అవకాశం దక్కిందని అన్నారు.ఈరోజు అనేకమంది మహిళలు నరేంద్ర మోడీ సుపరిపాలని చూసి నా వెంట నడవడానికి వస్తున్నారు,దీనికి బీజేపీ ఏ కారణం.అని మహిళలకు బిజెపి పెద్ద పీఠ వేసిన మహిళలకు రిజర్వేషన్లకు కల్పించిన,మొదటి లిస్టులోనే 12 సీట్లు ఇచ్చిన ఘనత భారతీయ జనతా పార్టీది కాదా? అని అన్నారు. రాజకీయ చదరంగంలో నిరుద్యోగ యువతను వాడుకొని మోసం చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా?ఏ ఒక్క సంవత్సరంలో జాబ్ క్యాలెండర్ నిర్వహించని అసమర్థ ప్రభుత్వం ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని నిప్పులు చెరిగారు,దొర దురహంకారానికి రాజకీయ అండదండలతో భయపెట్టి, మభ్య పెట్టి లొంగ తీసుకునే ప్రయత్నం మానుకోండి అని హెచ్చరించారు. కార్యకర్తల వాళ్ళ తల్లిదండ్రులు బిజెపి వెంట నడవమని ఈ అక్కకి అండగా ఉండమని పంపిస్తున్నారు. ఇది చాలు మా విజయానికి అని హితవు పలికారు. బెదిరింపులకు మేము వెనకాడము. నా కార్యకర్త సోదరుల కోసం నేను ఎంత దూరం అయిన వెళ్తాను.ఇది అహంకారానికి ఆత్మగౌరానికి మధ్య జరుగుతున్న పోటీ ఈ పోటీలో ఎంత దూరమైన వెళ్తాం తెగించి కొట్లాడుతాం దొరగడీలను బద్దలు కొట్టి జగిత్యాల ఖిల్లా పై కాషాయ జెండా ఎగరవేస్తాం. సుపరిపాలన అందిస్తాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, మండల గిరిజన మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్ రమణ,మాజీ మంత్రి రాజేశం గౌడ్ సమక్షంలో పార్టీలో చేరిన కూసరి రెడ్డి, కూసరి అజయ్, కూసరి మధు,చిట్ల గగన్,రాళ్లబండి సాయిరాం,లెక్కల కిరణ్, జంబర్తి సాకేత్,నల్ల యస్వంత్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ కౌన్సిలర్ కూసరి అనిల్, 15వ వార్డ్ కౌన్సిలర్ మల్లికార్జున్,కూసరి మహేష్, కండెల గంగాధర్,డిష్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అపూర్వ మద్దతు

### -కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల నుండి అపూర్వంగా మద్దతు వస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం 131 డివిజన్ చెరుకుపల్లి కాలనీ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సుజాత మిత్ర బృందంతో జాకీర్ ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు అదేవిధంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గాంధీ నగర్ బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి సాయి కిరణ్, సాయి కుమార్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు కొలన్ హన్మంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు గ్రాఫ్ పెరుగుతోందని, ఇటీవల కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 6 గ్యారంటీలను ప్రకటించినందున ఈ ప్రధాన హామీలు ప్రజల్లోకి బాగా వెళ్లాయని, దీనితో కాంగ్రెస్ పార్టీకి సాధారణ ప్రజలతో పాటు ఇతర పార్టీల నాయకులు కూడా ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. ప్రజల మద్దతు చూస్తుంటే ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో దారుణం
# కన్నతల్లినే కడతేర్చిన కోడుకు

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో దారుణం చోటుచేసుకుంది...కన్న తల్లిని కొడుకే దారుణంగా గొంతు నమిలి హత్య చిన్న సంఘటన కల్వకుర్తిలో చోటుచేసుకుంది...పట్టణంలోని విద్యానగర్లో తన కొడుకురమేష్ తో కలిసి బంగారమ్మ ఓ అద్దె ఇంట్లో ఉంటు జీవనం సాగిస్తుంది... తాగుడుకు బానిసైన తన కొడుకు రమేష్ తరచు తల్లి బంగారమ్మతో గొడవ పడుతుండేవాడు, ఇదే క్రమంలో క్షణికావేశానికి లోనైనారమేష్ తన తల్లిపట్ల కాలయముడిగా మారి తల్లి గొంతుకు మొలతాడు చుట్టి నులిమి దారుణంగా చంపాడు. రమేష్ కు చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో అన్ని తానై తల్లి బంగారమ్మ రమేష్ ను పెంచిపోషించి, చివరకు తన కొడుకు చేతిలోనే హత్యకు గురి కావడంతో స్థానికులు విషాదం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## సాయిబాబా గుడిలో మధు యాష్కి ప్రత్యేక పూజలు

**రాచకొండ:** తొమ్మిదిన్నర సంవత్సరాల రాక్షస పాలనకు అంతం కావడానికి సమయం ఆసన్నమైందని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాస్కీ గౌడ్ అన్నారు. ఆయనకు కాంగ్రెస్ టికెట్ లభించిన సందర్భంగా దిల్సుఖ్ నగర్ లోని సాయిబాబా గుడిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ చౌరస్తాలో తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న అమరవీరుడు శ్రీకాంత్ఆచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టికెట్ పై గెలిచి స్వలాభం కోసం అధికార పార్టీలో చేరిన సుధీర్ రెడ్డినీ ఓడించడమే తమ లక్ష్యంఅన్నారు. సుధీర్ రెడ్డి నాయకులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ అధికార దాహంతో తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నాడని ,ప్రజలు దీనినీ గమనిస్తున్నారని ప్రజల ఆశీస్సులతో తప్పకుండాఎల్బీనగర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తానని తెలియజేశారు. టికెట్ ఆశించి భంగపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందర్నీ కలుపుకొని ముందుకు పోతానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పాలేరు కాంగ్రెస్‌లో లుకలుకలు

**ఖమ్మం** ఖమ్మం కూసుమంచి మండలం పాలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు బయటపడ్డాయి. పాలేరు టికెట్ ఆశించి భంగపడిన రామసాయం మాధవరెడ్డి, శనివారం పాలేరు బీవీ రెడ్డిఫంక్షన్ హాల్ లో తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. ఎప్పటినుంచో కాంగ్రెస్ లో పని చేస్తున్న వారికి కాకుండా నిన్న మొన్న పార్టీలో చేరిన వారికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమనిప్రశ్నించారు. రెండు మూడు రోజుల్లో తాము ఏం చేద్దామో నిర్ణయం తెలియజేయాలని తన అనుచరులను కోరారు.

## నక్కల దిన్నెలో కార్డన్ అండ్ సెర్చ్

**మదనపల్లె** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నక్కలదిన్నె, నక్కలదిన్నె తాండా నందు కార్డన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డిఎస్పీ కేశప్ప తెలిపారు. నేటి ఉదయం మదనపల్లె వన్ టౌన్, టుటౌన్, సెబ్అధికారులు సంయుక్తంగా నక్కలదిన్నె నందు కార్డన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టుటౌన్, సెబ్ స్టేషన్లకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పీ గంగాధర రావు ఆదేశాల మేరకు కార్డన్ సర్చ్కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో నాటు సారా లభ్యం కాక పోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఇదే విధంగా ఇక్కడి ప్రజలు భవిష్యత్తులోనూ నాటు సారా తయారీ,విక్రయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదే విధంగా రికార్డులు సరిగ్గా లేని ఆరు వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి యజమానులు వాహనాలకు సంబంధించిన రికార్డులుచూపిస్తే విడుదల చేయడం జరుగుతుందని వివరించారు.

## సీఎం జగన్ ఓటమి ఖాయం

**గుంటూరు** ఎన్నికలు ఎప్పుడు జరిగినా సీఎం జగన్ ఓటమి ఖాయమని.. ఆ తర్వాత ఆయన జైలుకు వెళ్లడం తప్పదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. జగన్ అక్రమాల్ని, దోపిడీని ప్రజల్లోకితీసుకెళ్తున్నారనే కక్షతోనే చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి జైల్లో పెట్టారన్నారు. జగన్ లక్ష కోట్ల అవినీతి కేసులో 43 వేల కోట్ల అవినీతికి ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

## వైకాపా పాలనకు చరమగీతం పాడుతాం

**శ్రీకాళహస్తి** రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి ఉమ్మడిగా పోటీ చేసి ఈ అరాచక పాలనకు చరమగీతం పాడుతామని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి స్పష్టం చేశారు. నేడుశ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు నందు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి తలపెట్టిన నిజం గెలవాలికార్యక్రమంలో ఆయన పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

ఈ సందర్భంగా రామదాసు చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు అండగా తమ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిలిచారని. రానున్నఎన్నికల్లో తాము కలిసికట్టుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

## జగన్‌ను మరోసారి గెలిపించుకోవాలి

**మదనపల్లె** సంక్షేమ పాలన కోసం మరొక సారి వైసిపిని గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని మరొక సారి గెలిపించు కోవాలని ఎమ్మెల్యే నవాజ్ భాష విజ్ఞప్తి చేశారు.అన్నమయ్య జిల్లా మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలోని 15వవార్డుకు సంబంధించి రవీంద్రనాథ్ ఠాగూర్ మునిసిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీళ, కౌన్సిలర్లు రాజేష్, శంకరమ్మ, భాను ప్రకాష్, శ్రీనివాసులు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జగనన్నసురక్ష పథకం కింద ప్రజలకు వివిధ రకాల మున్సిపల్, పంచాయతీ సేవలను ప్రజలకు చేరువ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద సర్వే నిర్వహించి అనారోగ్యంతోబాధపడుతున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో గర్భిణికి వైద్యం

**పాలకొల్లు** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి అర్ధరాత్రి సమయంలో ఒకగర్భిణీ నెప్పులతో ప్రసవానికి వెళ్లగా వైద్యులు అందుబాటులో లేరు. దాంతో కుటుంబసభ్యులు స్థానిక ఎమ్మెల్యే రామానాయుడుకు ఫోన్చేసి సమాచారంఅందించారు.

స్పందించిన ఎమ్మెల్యే రామానాయుడు ఆసుపత్రి వద్దకు వెళ్లి గైనకాలజిసట్ వైద్యురాలు, మత్తు మందు డాక్టర్లను బయటనుంచి పిలిపించి హుటాహుటి న వైద్యం అందిచేందుకు కృషిచేశారు . గర్భిణీ ఆరోగ్యవంతమైన ఆడశిశువుకు జన్మనిచ్చింది కుటుంబసభ్యులు ఎమ్మెల్యే రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభించిన కేంద్ర మంత్రి

**విశాఖపట్నం** దేశంలోని హెల్త్ కేర్ రంగంలో తొమ్మిదేళ్లలో ఎన్నో గుణాత్మకమైన మార్పులు తీసుకువచ్చామని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్ సుఖ్ ఎల్. మాండవీయ అన్నారు.విశాఖ ఏయూ కన్వేన్షన్ హాల్లో ఆంధ్ర వైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన వర్చువల్ గా పాల్గొన్నారు.

23 కోట్ల రూపాయలతో 50 పడకల సామర్థ్యం తో నిర్మించబోయే క్రిటికల్ కేర్ బ్లాక్ కు శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ రోగులు వైద్యుల నిష్పత్తి లో అంతరం లేకుండా చాడాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.మెడికల్ ఎకో సిస్టమ్ తీసుకురావడం ఎంతైనా అవసరమన్నారు.

# నాయకుడా.. నాయకుడా మళ్లీ నువ్వే రావాలి

- బంగారు ముషీరాబాద్ స్వాప్నికుడు, ఎమ్మెల్యే ముఠా గోపాల్
- అన్ని వర్గాలకు సంక్షేమం , అభివృద్ధి పనులు
- నిరంతరం కార్మిక క్షేత్రంతోనే మమేకమయ్యే కార్మిక నాయకుడు







**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలోని కీలకమైన నియోజకవర్గం ముషీరాబాద్ లో మరోసారి ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ గెలవాలని స్థానికులు కోరుతున్నట్లు సమాచారం. ఈ మేరకు తామంతా బీఆర్ ఎస్ పార్టీకే ఓట్లు వేస్తామని అంటున్నారు. గతంలో బీజేపీ హయాంలో ముషీరాబాద్ నియోజకవర్గంలో అలజడులు ఉండేవని, 2018లో అప్పటి తెరాస అభ్యర్థిగా ముఠా గోపాల్ గెలిచాక ముషీరాబాద్ రూపురేఖలు మారిపోయాయని ప్రజలు భావిస్తున్నారు.

**- సంక్షేమం, అభివృద్ధి పనులకే పట్టం**

గత తొమ్మిదన్నర ఏళ్లలో ముషీరాబాద్ నియోజకవర్గం చాలా వేగంగా అభివృద్ధి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ఉమ్మడి ఏపీ పాలనలో బస్తీల్లో సమస్యలు విలయతాండవం చేసేవని, ఇప్పుడు అలాంటి బాధలు చాలా వరకు తగ్గాయని అంటున్నారు. బీఆర్ఎస్ సర్కార్ అభివృద్ధి విధానాలు, సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రగతిపథంలో పయనిస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. ముషీరాబాద్ లో ముఠా గోపాల్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక, అభివృద్ధి పనుల్లో వేగం పెరిగిందన్నారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయని తెలుస్తోంది. ఈ మేరకు లబ్ధిదారులే స్వయంగా ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా మేలు జరిగిందంటన్నారు.

**- పథకాలే మళ్లీ గెలిపిస్తాయట**

మిషన్ భగీరథ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, గృహలక్ష్మి, రెండు పడకల గదుల ఇళ్ల కేటాయింపు, ఆసరా, కుల సంఘాలకు భవనాలు, వివిధ కులాలకు ప్రత్యేక పథకాలు లాంటివన్నీ బీఆర్ఎస్ పార్టీకి కలిసివస్తాయని నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది. ఈ పథకాలతో పాటు మరిన్ని కొత్త పథకాల కోసం మరోసారి ముషీరాబాద్ లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలవాలని అంతా ముక్తకంఠంతో అభిప్రాయాలు వెల్లడించడం విశేషం

# ఉప్పల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా
# ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ను అధిష్టానం ప్రకటిస్తుందా.?

**ఉప్పల్ సర్కిల్లో బైక్ ర్యాలీ నిర్వహించిన ఎన్ వి ఎస్ ఎస్**
**బిజెపి బలాన్ని చూపించుకోవడానికైనా బైక్ ర్యాలీ**
**బిజెపి అభ్యర్థులుగా పోటీ చేసే అభ్యర్థులు ఎవరు ఈ బైక్ ర్యాలీలో పాల్గొనలేదు కారణం ఏమిటి.?**
**ప్రభుత్వానికి నీతులు చెప్పే ఎన్ వి ఎస్ ఎస్ తాను మాత్రం బైక్ ర్యాలీలో తలకు హెల్మెట్ పెట్టుకోడా.?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బిజెపి అధిష్టానం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు సంకేతాలు పంపించిందా.? అందుకేనా ఉప్పల్ సర్కిల్లో తన బలాన్ని తన బలాన్ని చూపించుకోవడానికి బైక్ ర్యాలీ నిర్వహించిన ఎన్ వి ఎస్ ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రశ్నల వర్షం కురిపించే రాష్ట్ర ఉపాధ్యక్షులు మరీ బైక్ ర్యాలీలో తాను మాత్రం హెల్మెట్ పెట్టుకోకుండా తన కార్యకర్తలు కూడా ఎవరు హెల్మెట్ పెట్టుకోకుండా బైక్ ర్యాలీ నిర్వహించాడు అంటే ట్రాఫిక్ పోలీసులు బిజెపి పార్టీ నాయకుల బండ్లకు ఫోటోలు తీయరా.? మరి ఈ బండ్లకు ఫైన్ లు వెయ్యరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ కార్యకర్తలు కు కొదవలేదని అధిష్టానానికి ప్రజలకు తెలపడానికి బైక్ ర్యాలీ నిర్వహించాడని ప్రజలు గుసగుసలాడుతున్నారు. మరి బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉన్నామని బిజెపి అధిష్టానానికి వినతి పత్రం ఇచ్చిన నాయకులు ఎవరు ఈ బైక్ ర్యాలీలో పాల్గొనకపోవడం చర్చనీయంగా మారింది. హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ నుండి బైక్ ర్యాలీని ప్రారంభించి ఉప్పల్ ఏషియన్ థియేటర్ వరకు ఈ ర్యాలీని నిర్వహించారు.గత నెలలో బిజెపి పార్టీలో చేరిన ఈటెల రాజేందర్ అనుచరుడు ఉప్పల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే అని ప్రచారం కూడా చేసుకుంటున్న సందర్భంలో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నిర్వహించిన ఈ బైక్ ర్యాలీలో ఈటెల రాజేందర్ అనుచరుడు ఈ ర్యాలీలో లేకపోవడం చర్చనీయంగా మారింది. ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ పిలుపు మేరకు బైక్ ర్యాలీలో బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు ఈ ర్యాలీలో పాల్గొన్న కొంతమంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రచారం చేసుకుంటున్నా వారు ఈ ర్యాలీలో పాల్గొన లేదంటే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు దూరంగా ఉండాలని ఈ ర్యాలీలో పాల్గొనలేదా అని చర్చించుకున్నారు.

ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ పుట్టినప్పటి నుంచి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ను కాదని అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మరి ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చాలామంది ఆశావాదులు తమకు పార్టీ టికెట్టు వస్తుందని నమ్మకంతో చాప కింద నీరులా ప్రచారం కూడా చేసుకున్నారని తీరా సమయానికి అధిష్టానం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ వైపు మొగ్గు చూపడంతో ఎమ్మెల్యే అభ్యర్థులమని ప్రచారం చేసుకున్న నాయకులు ఈ ర్యాలీలో పాల్గొనలేదని ఇప్పటివరకు నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు లేకపోవడం కొత్తగా వచ్చిన వారు గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించడం రాష్ట్ర నాయకులకు డివిజన్ నాయకులకు తెలియకుండా సొంతంగా కార్యక్రమాలు చేసుకోవడం చూస్తుంటే పార్టీని భ్రష్టు పట్టించడానికి కొంతమంది నాయకులు కంకణం కట్టుకున్నారా అని బిజెపి నాయకులు చర్చించుకోవడం చూస్తుంటే నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారా అని అర్థమవుతుందని బిజెపి సీనియర్ నాయకులు చర్చించుకున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే నాయకులను పార్టీలో ప్రోత్సహించొద్దని అలాంటి వారి వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలంగా ఉందని క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలు, డివిజన్ కమిటీలు, ఏర్పాటు చేసుకొని ఎన్నికల రణరంగంలో ముందు వరుసలో ఉన్నామని ఈసారి ఎలాగైనా ఉప్పల్ నియోజకవర్గం పై కాషాయం జెండాను ఎగరవేస్తామని ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నాయకత్వాన్ని బలపరుస్తామని కార్యకర్తలు చర్చించుకోవడం చూస్తుంటే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు అధిష్టానం ఉప్పల్ నియోజకవర్గ టికెట్ ను ఖరారు చేసినందుకే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముందుగా తన బలాన్ని తన బలగాన్ని చూపించుకోవడానికి బైక్ ర్యాలీ నిర్వహించారని కొత్తగా పార్టీలో వచ్చినవారు సహకరించిన సహకరించక పోయినా తమ కార్యక్రమాలను తాము చేసుకుంటూ పోతామని తమకంటూ బలగం బలం ఉందని బిజెపి నాయకులు చర్చించుకోవడం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నాయకత్వాన్ని బలపరుస్తామని గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో రెండో స్థానంలో బీజేపీ పార్టీ అభ్యర్థులు ఉండడం పార్టీ బలంగా ఉన్నదని చెప్పుకోవడానికి గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలే ఒక ఉదాహరణ అని అసెంబ్లీ ఎన్నికల్లో తప్పనిసరిగా ఉప్పల్ నియోజకవర్గంలో కాషాయం జెండాను ఎగరవేస్తామని కార్యకర్తలు నాయకులు చర్చించుకోవడం చూస్తుంటే నియోజకవర్గంలో అద్భుతం జరిగిన ఆశ్చర్యపోవద్దని కార్యకర్తలు అంటున్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం పసిపాప మృతి

ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) మెరుగైన వైద్యం కోసం పలు ప్రాంతాల నుంచి హైదరాబాద్ మహానగరానికి వైద్యం కోసం వస్తుంటారు. ఆంధ్ర ప్రదేశ్ భీమవరం, కు చెందిన జ్యోతి డెలివరీ కోసం స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చూపించగా గల్బ్లాడర్ కు సంబంధించిన సమస్య ఉందని వైద్యులు నిర్ధారించారు.సదరు హాస్పిటల్ యాజమాన్యం ఎల్బీనగర్ లోని రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది. రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యానికి 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని యాజమాన్యం పేషంట్ బంధువులకు తెలియజేశారు.ఆపరేషన్ కి పేషంట్ బందువులు ఒప్పుకున్నారు.25 వ తేదీన డెలివరీ చేశారు.అనంతరం పాప పుట్టింది.26 వ తేదీన పాప ఆరోగ్యం బాగా లేదని ఆపరేషన్ చేయాలని చెప్పారు.తర్వాత ఆపరేషన్ చేసి ఆపరేషన్ సక్సెస్ అని చెప్పారు.28 వ తేదీన పాప చనిపోయిందని హాస్పిటల్ సిబ్బంది కుటుంబ సభ్యులకు తెలియజేశారు.ఆ సంఘటనతో తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు ఆవేదనకు గురయ్యారు.

**బాధిత కుటుంబ సభ్యుల ఆవేదన..**

మెరుగైన వైద్యం కోసం వస్తే వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పసిపాప చనిపోయిందని ఓ తల్లి ఆవేదనను ఏవరు తీర్చగలరిని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు.వేరే పాప కు ఇవ్వాల్సిన మెడిసిన్ మా పాపకు ఇవ్వడంతో పాప చనిపోయిందని ఇంత నిర్లక్ష్యంగా సిబ్బంది పనితీరు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మా పొలం అమ్మి మరి డబ్బులు కట్టమని అన్నారు.

**సామాజిక ఉద్యమ కారుడు వేముల కొండల్ గౌడ్..**

ఎల్.బి.నగర్ ప్రాంతంలో పలు ప్రవైట్ హాస్పిటల్స్ ఇక్కడ ఉండటంతో మెరుగైన వైద్యం కోసం పలు ప్రాంతాల నుండి వైద్యం కోసం ఇక్కడికి వస్తుంటారు.ఎల్.బి.నగర్ లో ఇటీవల తరచుగా ( ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డేడ్) సంఘటనలు పునరావృతం అవుతున్నాయని వైద్యుల నిర్లక్ష్యంతో ఎందరో




సామాన్యులు చనిపోతున్నారు. బాధిత కుటుంబ సభ్యులు, ఆందోళనలు, నిరసనలు, రాస్తారోకోలు చేస్తే, సెటిల్మెంట్లతో హాస్పిటల్స్ పేరు డ్యామేజ్ అవ్వకుండా వ్యవహారాలను చక్కబెడుతున్నారు హాస్పిటల్ యాజమాన్యం కొందరు ఇలాంటి సంఘటనలపై రంగారెడ్డి జిల్లా వైద్యాధికారులు స్పందించి సుమోటోగా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి సాగుతుంది



ధర్పలీ(ప్రశ్న న్యూస్) బహుజన సమాజ్ పార్టీ నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేడు ధర్పల్లీ మండల కేంద్రంలో బీఎస్పీ పార్టి నాయకులు షాదీ ఖానాలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా నిజామాబాద్ రూరల్ ఇన్చార్జ్ కళా శ్రీనివాస్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీని గ్రామా గ్రామానా తీసుకెల్లడానికీ ఈ నెల 30 తారీఖు నుండి ధర్పల్లీ మండలంలో ఇంటింటి ప్రచారం మొదలు పెడతామని నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.త్వరలో పార్టి రాష్ట్ర అధ్యక్షులు ఆరెస్ ప్రవీణ్ కుమార్ సభ ధర్పల్లీ మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందనీ.బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనారిటీ వర్గాల కోసం పాటు పడుతున్న బీఎస్పీ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరడం జరిగింది.గడిచిన 10 ఏండ్ల నుండి రెండు సార్లు అధికారంలో ఉన్న బిఆరెస్ పార్టీ ప్రజలను అష్ట కష్టాలు పెడుతుందని,అత్యంత అవినీతికి పాల్పడుతూ పేద ప్రజల ఇబ్బందులకు గురి చేసిందని దళిత బందు పేరుతో,బీసీ బందు పేరుతో పేద ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని,పథకాలు అన్నీ వారి అనుచరులకే కట్టబెడుతు అసలైన ఉదాహరణకు రేకులపల్లిలో అసలైన లబ్దిదారులకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్థం చేసారు.బీఎస్పీ అధికారంలోకి వస్తే అట్టడుగు వర్గాలకు మేలు జరుగుతుందని,అవినీతి లేని సమాజాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు.ఎన్నికల వేళ ఓట్ల కోసం వచ్చే పార్టీలను నమ్మవద్దని పేద ప్రజల కోసం పోరాటం చేస్తున్న బీఎస్పీకి ఓటు వెయ్యాలని మీడియా ముఖంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్రాల ప్రసాద్,సున్నం నరేశ్,యోగి,అనిల్,రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పదును తగ్గిన కేసీఆర్ ఉపన్యాసాలు

### చెప్పేదేమీ లేదంటూ

ఇప్పటి వరకు నిర్వహించిన 13 సభల్లో కేసీఆర్ తాను కొత్తగా చెప్పేదేమీ లేదు అంటూ ప్రసంగం మొదలు పెడుతున్నారు. మొదటి మాటే ప్రజలను నిరుత్సాహ పరుస్తోంది. కొత్తగా ఏదైనా చెబుతారని సభలకు వస్తున్న జనానికి కొత్తగా చెప్పేదేమీ లేదు అంతా మీకు తెలుసు అనడంతోనే నిరాశ చెందుతున్నా. వాస్తవానికి జనానికి తెలిసింది చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు, బీఆర్ఎస్ నాయకులు అరాచకాలు, దౌర్జన్యాలు, కబ్జాలు, కమీషన్లే. వీటి గురించి అయినా కేసీఆర్ మాట్లాడతారని ప్రజలు ఆశిస్తున్నారు. కానీ ఇసారి జరుగకుండా చూస్తానని చెప్పడం లేదు. పథకాలన్నీ అధికార పార్టీ నేతలకే అందుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. వాటిపై మాట్లాడడం లేదు. గతంలో తాను కుర్చీ వేసుకుని కూర్చుండి పని చేయిస్తా అని చెప్పేవారు కానీ ఆ మాట ఎక్కడా నిలబెట్టుకోలేదు. దీంతో ఇసారి ఆమాట ఎత్తడం లేదు. ఉద్యోగాల భర్తీ, రైతుల రుణమాఫీ ఊసే ఎత్తడం లేదు. దీంతో చప్పగా సాగుతున్న కేసీఆర్ సభలను చూసి సొంత పార్టీ నేతలే ఆశ్చర్యపోతున్నారు.

### డిఫెన్స్, బెదిరింపులు

ఇక కేసీఆర్ ఈసారి కొత్తగా డిఫెన్స్ వ్యాఖ్యలు, బెదిరింపు మాటలు చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన సభల్లో ఓడిపోతే మాకు పోయేదేం లేదు ఇంట్లో కూర్చుంటం అని చెబుతున్నారు. మరోవైపు తమను ఓడిస్తే నష్టపోయేది ప్రజలే అని బెదిరిస్తున్నారు. ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అయితే బీఆర్ఎస్ ఓడిపోతే హైదరాబాద్ అమరావతి అవుతుందని హెచ్చరించారు. ముఖ్యమైన మంత్రి కేటీఆర్ తెలంగాణను రాబంధుల చేతిలో పెట్టొద్దని అంటున్నారు. మొత్తంగా వాడి, పదును లేని కేసీఆర్ స్పీచ్ ఈసారి బీఆర్ఎస్‌కు పెద్ద మైనస్ అని సొంత పార్టీ నేతలు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున ఇప్పటికైనా కేసీఆర్ జోరు పెంచాలని కోరుతున్నారు.

## అధికారంలోకి రాగానే రెండు గంటల్లో కులగణన

వెనుకబడిన ప్రజల కంటే పారిశ్రామికవేత్తలకు కేంద్రం సహాయం చేయడాన్ని రాహుల్ గాంధీ టార్గెట్ చేశారు. ఏ ప్రభుత్వమైనా రెండు విధాలుగా పనిచేస్తుందని, అందులో ఒక మార్గం రాష్ట్రంలోని ధనవంతులకు సహాయం చేయడం, రెండవది రాష్ట్రంలోని పేద ప్రజలకు సహాయం చేయడం అన్నారు. పేదలు, కూలీలు, రైతులు, నిరుద్యోగులు, గిరిజనులు, దళితులు, వెనుకబడిన వారికి తాము సహాయం చేస్తున్నామని రాహుల్ తెలిపారు. వారి ప్రభుత్వం పెద్ద హామీలు ఇచ్చి చివరికి అదానీ జీకి సహాయం చేస్తుందన్నారు.

# మేడిగడ్డ పిల్లర్ కుంగడంపై రాష్ట్రానికి కేంద్రం లేఖ

సంబంధించిన ఈ డాక్యుమెంట్లు లేనట్టుగా భావిస్తామని, ఆ మేరకు తదుపరి చర్యలు చేపడతామని హెచ్చరించింది. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ కుంగడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ కేసీఆర్ టార్గెట్ గా ఆరోపణలు గుపించాయి. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు వందేళ్లైన చెక్కు చెదరలేదని.. బీఆర్ఎ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులు నాలుగేళ్లు కూడా ఆగడం లేదని హస్తం నేతలు ఎద్దేవా చేశారు. అయితే పిల్లర్ కుంగడంపై అధికారులు కుట్ర కోణం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఇందుకు సంబంధించి పోలీసులు ఇంతవరకు ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎన్నికల వేళ మేడ్డిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్ కుంగడం బీఆర్ఎస్ ఇబ్బందేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ప్రతిపక్షాల ఆరోపణలను బీఆర్ఎస్ తిప్పికొడుతోంది.

# టీడీపీ పోటీపై కాసాని క్లారిటీ

రాజమండ్రి / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు ముంచుకొస్తున్నా కొద్దీ రాజకీయ సమీకరణాలు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఇప్పటికే పార్టీలన్నీ తమ అభ్యర్థులను బరిలోకి దించి ప్రచారం కూడా ప్రారంభించేశాయి. కానీ తెలంగాణ టీడీపీ పరిస్థితి మాత్రం ఇంకా ఎటూ తేలట్లేదు. ఒకసారేమో అన్ని సీట్లలో బరిలోకి దిగుతామని.. మరోసారేమో 89 స్థానాల్లో పోటీ చేస్తామని ఇంకోసారేమో అసలు పోటీ చేయట్లేదని ఇలా రోజుకో వార్త బయటికి వస్తూ తెలుగు తమ్ముళ్లను కన్ఫ్యూజ్ చేస్తున్నాయి. అంతేనా టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కూడా సైకిల్ దిగి కారెక్కనున్నట్టు కూడా జోరుగా ప్రచారం సాగింది.

ఈ నేపథ్యంలోనే ఇలాంటి ప్రచారాలన్నింటిపై స్పందించిన కాసాని ఓ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుతో ములాఖత్ అయిన కాసాని జ్ఞానేశ్వర్.. తెలంగాణ ఎన్నికలపై చర్చించినట్టు తెలిపారు. తెలంగాణలో టీడీపీ బ్రహ్మాండంగా పోటీ చేస్తుందని వీలైనన్ని ఎక్కువ స్థానాల నుంచి బరిలో దిగుతామని కాసాని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకైతే అన్ని స్థానాల నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పొత్తు కూడా ఇంకా ఎవరితో పెట్టుకోలేదన్నారు.

అయితే ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్నది ఎవరెవరితో పొత్తు ఉండబోతోందన్నది నేడు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌తో భేటీ అయిన తర్వాత స్పష్టత రానుందని చెప్పుకొచ్చారు. అయితే తెలంగాణలో టీడీపీ పరిస్థితి చాలా బాగుందని ఆ మాటకొస్తే ఏపీలో కంటే తెలంగాణలోనే చాలా బెస్ట్ అని కీలక కామెంట్ చేశారు కాసాని. ఇక తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న ప్రచారంపై కూడా కాసాని స్పందించారు. ఆ వార్తలన్నీ అవాస్తవమని తనకు ఏ పార్టీ నుంచి పిలుపు రాలేదని క్లారిటీ ఇచ్చారు. తన దృష్టిలో టీడీపీ మాత్రమే బెస్ట్ అని చెప్పుకొచ్చారు. ఇక రాజకీయ నేతల్లో నారా చంద్రబాబు బెస్ట్ అని పేర్కొన్నారు. కాసాని వ్యాఖ్యలతో మొత్తానికి తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని క్లారిటీ ఇచ్చారు. అయితే అది ఎన్ని స్థానాల్లో ఎవరితో కలిసి అన్నది మాత్రం స్పష్టత ఇవ్వలేదు.

# చంద్రబాబును చంపేస్తామని బాహాటంగానే చెబుతున్నారు

'నిజం గెలవాలి' పేరుతో తన తల్లి భువనేశ్వరి ప్రజల్లోకి వెళ్తుంటే ఆమెను కూడా అరెస్ట్ చేస్తామంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. '50 రోజులుగా చంద్రబాబును జైలులో ఉంచి ఏం సాధించారు? కొత్త ఆధారం ఒక్కటైనా ప్రజల ముందు ఉంచగలిగారా?. స్కిల్, ఫైబర్ నెట్ కేసులో ఏ ఒక్క ఆధారమైనా చూపారా? ఆధారాలుంటే బయట పెట్టాలని సవాల్ చేస్తున్నా. స్కిల్ కేసులో నా కుటుంబ సభ్యులు, మిత్రుల పాత్ర లేదు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక్క రూపాయి అవినీతి చేయలేదు. మా ఆస్తులు, ఐటీ రిటర్న్ ప్రజల ముందు ఉంచేందుకు మేం సిద్ధం.' అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు.

### బస్సు యాత్ర కాదు గాలియాత్ర

వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును ప్రజల్లోకి రానీయకుండా సైకో జగన్ బంధించారని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన్ను బయటకు రానీయకుండా లాయర్ ఫీజుకు రూ.10 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేయకుంటే జగన్ పదేళ్లు బెయిల్ పై బయట ఎలా ఉన్నారని, సొంత బాబాయిని చంపిన అవినాష్ బయట ఎలా ఉన్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 32 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, రైతుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండిపడ్డారు. వైసీపీ నేతలు బస్సు యాత్ర పేరుతో గాలి యాత్ర చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత చాలా ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు.

### సైకో జగన్ ను వదిలిపెట్టం

కావలిలో వైసీపీ నాయకుడికి దారి ఇవ్వలేదని, హారన్ కొట్టాడని ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి పాల్పడ్డారని, ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయని, అయినా ఇంతవరకూ చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, సైకో జగన్ ను వదిలిపెట్టమని, ప్రజల తరపున పోరాడతామని లోకేశ్ స్పష్టం చేశారు.

### భయంగా ఉంది

జైలులో చంద్రబాబు భద్రతపై ఆందోళనగా ఉందని లోకేశ్ అన్నారు. వైద్య పరీక్షల పేరుతో ఏం చేస్తారోననే భయం ఉన్నట్లు చెప్పారు. జైలు పరిసరాల్లో డ్రోన్లు ఎగురుతున్నాయని, గంజాయి సరఫరా జరుగుతుందని ఆరోపించిన ఆయన, చంద్రబాబు లోపలికి వెళ్లే దృశ్యాలు ఎలా బయటకొచ్చాయని నిలదీశారు. సీఐడీ అధికారుల కాల్ డేటా రికార్డులన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

# దమ్ముంటే కర్ణాటకకు రా.. మేమేంటో చూపిస్తాం

కర్ణాటకలో ప్రతీ మహిళకు నెలకు రూ. 2000 అందిస్తున్నామని వివరించారు. మేం చెప్పేది నిజమో కాదు కర్ణాటకలో ప్రతీ ఇంటికి వెళ్లి అడగండని కోరారు. కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలోనూ ప్రతీ మహిళకు కాంగ్రెస్ ఉచిత బస్సు ప్రయాణం అందిస్తామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని శివ కుమార్ స్పష్టం చేశారు. బీజేపీకి బీ టీమ్ లా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందన్నారు. కర్ణాటకకు రండి.. తాము ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామో లేదో చూపిస్తామని కేసీఆర్, కేటీఆర్ కు సవాల్ విసిరారు. తేదీ, సమయం మీరు చెప్పండి మిమ్మల్ని బస్సులో తీసుకెళ్లి నిరూపించడానికి తాం సిద్ధంగా ఉన్నట్లు శివకుమార్ స్పష్టం చేశారు.డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని శివకుమార్ జోస్యం చెప్పారు. ఎన్నికల తరువాత కేసీఆర్ ఇక ఫామ్ హౌస్ వెళ్లి రెస్ట్ తీసుకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. కాగా కాంగ్రెస్ శుక్రవారం రెండో జాబితా ప్రకటించిన విషయం తెలిసిందే. 45 మందితో కాంగ్రెస్ రెండో లిస్ట్ ను విడుదల చేసింది.

# కేసీఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే బూటకం

కోసం కొట్లాడే నాయకులున్నారు. అలాంటి వారికి ఓట్లేద్దామా? మన భవిష్యత్తు వాళ్ల చేతుల్లో పెడదామా?' అంటూ హరీష్ ప్రజలను ప్రశ్నించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడప గడపకూ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

### కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు

మోసం, దగాకు మారు పేరు కాంగ్రెస్ అని, ఆ పార్టీని నమ్మి ఓటేస్తే ఆగం అవుతారని హరీష్ రావు విమర్శించారు. అధికారంలోకి వస్తే గిరిజన తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు సీట్ల కోసం యుద్ధాలు చేస్తున్నారని, ఢిల్లీ అహంకారం కావాలా? తెలంగాణ ఆత్మగౌరవం కావాలో? ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రైతులకు 3 గంటల విద్యుత్ సరిపోతుందని అంటున్నారని, రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంట్ కావాలనుకునే వాళ్లు బీఆర్ఎస్ కు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలించే కర్ణాటకలో, బీజేపీ పాలించే మహారాష్ట్రలోనూ 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకుంటోందని, టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ నేతలే విమర్శిస్తున్నారని, అలాంటి పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని సైతం అమ్మేస్తారని వ్యాఖ్యానించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇక్కడ ఏం ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తారని ప్రశ్నించారు.

### ఒకే ఒక్కడు కేసీఆర్

తెలంగాణ ఈ రోజు అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందంటే దానికి కారణం సీఎం కేసీఆరేనని మంత్రి హరీష్ రావు కొనియాడారు. రైతులకు డబ్బులిచ్చిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తే ఎకరాకు రూ.16 వేల చొప్పున రైతు బంధు ఇస్తామన్నారు. తెలంగాణ ఏటా 10 వేల మంది వైద్యులను దేశానికి అందిస్తోందని, ఐటీ, ఇతర రంగాల్లోనూ ఉద్యోగాల కల్పనలో ఫస్ట్ ప్లేస్ లో ఉందని వివరించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చి ఏజెన్సీలోని గిరిజన రైతులను ఆదుకున్నామన్నారు. రైతు బీమా మాదిరిగానే, భూమి లేని పేదలకు రూ.5 లక్షల బీమా వర్తింప చేస్తామన్నారు. ఈ పదేళ్లలో కరువు, కర్ఫ్యూ లేదని, అభివృద్ధే ఉందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని హామీలు గుప్పించినా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, మూడోసారి సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని హరీష్ ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో తగ్గుతోన్న ఉష్ణోగ్రతలు

పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గుతోన్నాయి. పట్నంలో అక్టోబర్ 27న సగటు కనిష్ట ఉష్ణోగ్రత 16.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.రాష్ట్రంలో గత రెండు రోజులుగా రాత్రి సమయంలో చలిగాలులు వీస్తున్నట్లు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి మల్కాజిగిరిలో అత్యల్ప ఉష్ణోగ్రత 11.6 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. శేరిలింగంపల్లిలో 12.1 డిగ్రీల సెల్సియస్, రాజేంద్రనగర్‌లో 12.6 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. రామచంద్రపురం %ఒ% పటాన్‌చెరువులో 12.8 డిగ్రీల సెల్సియస్, సికింద్రాబాద్, చందానగర్, కుత్బుల్లాపూర్‌లో వరుసగా 14 డిగ్రీల సెల్సియస్, 14 డిగ్రీల సెల్సియస్, 14.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రానున్న రోజుల్లో ఈ ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతుండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది స్వెట్టర్లను బయటకు తీశారు.

# టీడీపీ-జనసేన పొత్తులో కీలక స్టెప్

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రెండు పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. ఏపీలోని కరువు పరిస్థితులు, రైతు సమస్యలపై ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. దీంతో పాటు ఉమ్మడి మ్యానిఫెస్టోపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. టీడీపీ ఇప్పటికే ఆరు గ్యారెంటీల పేరుతో మినీ మ్యానిఫెస్టో ప్రకటించింది. ఈ మ్యానిఫెస్టో బాగుందని కితాబిచ్చిన పవన్.. జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా కొన్ని మార్పులు సూచించారు. ఈ మార్పులపై టీడీపీ కూడా ఏకాభిప్రాయం వ్యక్తం చేయగా నవంబర్ 1న ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రకటించనున్నారు.ఈ క్రమంలో పొత్తులో టీడీపీ, జనసేన మరో అడుగు ముందుకేశాయి. రాష్ట్ర స్థాయిలో రెండు పార్టీలు ఏకమవ్వగా జిల్లా స్థాయిలో కూడా నేతల మధ్య సమన్వయం కుదిరేలా కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జిల్లా స్థాయిలో టీడీపీ-జనసేన సమన్వయ సమావేశాలు జరగనున్నాయి. 29, 30,31వ తేదీల్లో ఉమ్మడి జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించనున్నారు. ఇరు పార్టీల నుంచి ఒక్కొక్కరు చొప్పున సమన్వయ సమావేశాలకు సీనియర్ నేతలు హాజరుకానున్నారు. జిల్లా స్థాయిలో ఎలా కలిసి పనిచేయాలనే అంశంతో పాటు ప్రజా సమస్యలపై కలిసి పోరాటం చేయడంపై చర్చించనున్నారని తెలుస్తోంది. జిల్లా స్థాయిలో కూడా రెండు పార్టీల నేతల మధ్య సమన్వయం ఏర్పడటానికి ఈ సమావేశాలు కీలకంగా మారనున్నాయి. ఈ సమావేశాలను రాష్ట్రస్థాయి నేతలు పర్యవేక్షించనున్నారు.ఈ సమావేశాల్లో ఎలాంటి అంశాలు చర్చించాలనే దానిపై ఇటీవల జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ జనసేన జిల్లా అధ్యక్షులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో టీడీపీతో నేతలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో టీడీపీ నేతలను కలవాలని, వారితో కలిసి కార్యక్రమాలకు ప్లాన్ చేయాలని తెలిపారు. ఏపీలో ఎన్నికలకు కొద్ది నెలలు మాత్రమే సమయం ఉంది. దీంతో పార్టీలన్నీ స్పీడ్ పెంచాయి. మొన్నటివరకు లోకేష్ యువగళం పాదయాత్ర, చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీ యాత్ర, పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్రతో ప్రజల్లోనే ఉన్నారు. ఇటీవల చంద్రబాబు అరెస్ట్ తర్వాత టీడీపీ కార్యక్రమాలకు బ్రేక్ పడింది. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ కార్యక్రమాలు చేపడుతుంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించడంపై టీడీపీ దృష్టి పెట్టలేదు. చంద్రబాబు అరెస్టైన సమయంలో టీడీపీతో పొత్తుపై పవన్ చేసిన ప్రకటన తెలుగు తమ్ముళ్లకు కాస్త ధైర్యం ఇచ్చింది.

# ఐటీ రంగంలో హైదరాబాద్ టాప్..



**హైదరాబాద్ :** ఐటీ రంగంలో హైదరాబాద్ దూసుకుపోతుంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తమ కంపెనీలు ఇక్కడ నెలకొల్పేందుకు ఆసక్తిని చూపిస్తున్నాయి. సిలికాన్ వ్యాలీ బెంగళూరుతో పోలిస్తే ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వ సరళీకృత విధానాలు, ఆఫీస్ స్పేస్, అనుకూల వాతావరణం, మానవవనరుల లభ్యత, శాంతిభద్రతలు, రవాణా సౌకర్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్న యాజమాన్యాలు దేశంలోనే మొదటి ప్రాధాన్యతగా హైదరాబాద్ నగరాన్ని ఎంచుకుంటున్నాయి. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఐటీ పెట్టుబడులను ఆకర్షిస్తుండడంతో యువతకు పెద్ద ఎత్తున సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు లభిస్తున్నాయి.

# వలస నేతలను నమ్మి బోర్లాపడిన టీ బీజేపీ

ఉందో అదే సిద్ధాంతంతో ముందుకు సాగింది. ఈ సిద్ధాంతమే బీజేపీని రెండు స్థానాల నుంచి 300 స్థానాలు సాధించే పార్టీగా చేసింది. కానీ మోదీ ప్రధాని అయ్యాక దేశవ్యాప్తంగా కాషాయ జెండా ఎగరాలన్న ఆకాంక్షతో పనిచేస్తున్నారు. అయితే ఆకాంక్ష మంచిదే కానీ, దానికి అనుసరిస్తున్న విధానం, సిద్ధాంతాన్ని పక్కన పెట్టడమే పార్టీకి అపఖ్యాతి తెచ్చి పెడుతోంది.

### ఆ కారణంగానే తెలంగాణలో బోల్తా..

తెలంగాణలో చాలా మంది బీజేపీ నాయకులు, లక్షల మంది కార్యకర్తలు ఉన్నారు. కానీ, దక్షిణాదిన బీజేపీ జెండా ఎగరాలన్న లక్ష్యంతో నరేంద్రమోదీ, అమితషా ద్వయం పార్టీలోకి వలసలను ప్రోత్సహించింది. గెలిచే సత్తా ఉన్న ఏ పార్టీ నాయకులను అయినా చేర్చుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం చేరికల కమిటీనే ఏర్పాటు చేశారు. అప్పటికే బీజేపీ అధ్యక్షుడు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సర్వశక్తులూ ఒడుతున్నారు. ఈ తరుణంలో పార్టీ అధికార పార్టీని ఢీకొనేస్థాయికి ఎదిగింది. ఇలాంటి తరుణంలో పార్టీలో చేరేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌తోపాటు పలు పార్టీల నేతలు ఆసక్తి చూపారు. ఇందులో బలమైన నాయకులను పార్టీలో చేర్చుకున్నారు. కానీ, ఇదే ఆ పార్టీకి ముప్పుగా మారింది. వలస నేతలు పెరగడంతో తెలంగాణ బీజేపీలో సిద్ధాంతం పూర్తిగా పక్కకుపోయింది. క్రమశిక్షణకు మారుపేరైన బీజేపీలో అలకలు, అసమ్మతులు, గ్రూపు రాజకీయాలు పెరిగాయి. అవి ఎక్కడి వరకు వెళ్లాయంటే అధ్యక్షుడిని మార్చేందుకు అధినాయత్వంపై ఒత్తిడి చేసేస్థాయికి చేరాయి. వలస నేతల మాటలు నమ్మి పార్టీ అధ్యక్షుడు, హోం మంత్రి బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించారు.

### అధ్యక్షుడి మార్పుతో పడిపోతున్న గ్రాఫ్

టీబీజేపీ అధ్యక్షుడి మార్పు అదే సమయంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ ప్రభావం బీజేపీపై పడింది. బీజేపీ సిద్ధాంతానికి కట్టుబడిన నేతలంతా సంజయ్ మార్పును వ్యతిరేకించారు. కానీ అధిష్టానం నిర్ణయమని గౌరవించి మౌనంగా ఉండిపోయారు. కానీ తర్వాత పరిస్థితి రోజురోజుకూ దిగజారుతూ వచ్చింది. ఏడాది క్రితం బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న పార్టీ సరిగ్గా ఎన్నికల సమయానికి రేసులో మూడో స్థానానికి చేరింది.

### చాలా రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి

వలస నేతలను నమ్ముకుని బీజేపీ దేశంలో కొన్ని రాష్ట్రాల్లో సక్సెస్ అయింది. ఆ తరహాలోనే తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని భావించింది. కానీ అధిష్టానం నిర్ణయం తప్పని తేలిపోయింది. అసోం, బెంగాల్, మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్, బీహార్, త్రిపుర, కర్ణాటకలో ఇలా వలస నేతలను ప్రోత్సహించి అధికారంలోకి రావాలని ప్రయత్నించింది. ఇందులో బెంగల్‌లో విఫలమైంది. అధికారం దరిదాపులకు వచ్చి ఆగిపోయింది. ఇక బీహార్‌తో జేడీఎస్‌తో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆ పార్టీనే కబళించే ప్రయత్నం చేసింది. దీనిని ఆదిలోనే గుర్తించిన నితీశ్‌కుమార్ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు. కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో వలస ఎమ్మెల్యేను ప్రోత్సహించి అధికారం చేపట్టింది. అయితే కార్ణటకలో తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయింది. గోవా, అసోం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోనే పార్టీ పటిష్టంగా ఉంది. ఢిల్లీలో ఇలాంటి ప్రయత్నం చేసినా కేజ్రీవాల్ ముందు ఫలించలేదు.

# రక్తం ఇవ్వకున్నా ఎర్ర రక్త కణాలు తగ్గిపోతాయి

**- మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి**

**వికారాబాద్ :** ఎర్ర రక్త కణాల (ఖీఃఅ) సగటు జీవిత కాలము 110 మొదలు 112 రోజులు అని ఈ కాల వ్యవధి అనంతరం అవి శరీరంలో నశించిపోతాయి అని వాటి స్థానములో కొత్తవి చేరతాయి అని ఈ క్రమ విధానములో ప్రతి మానవునిలో ప్రాణం ఉన్నంత వరకు ఈ ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది అని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు. కాబట్టి మీరు రక్త దానము చేయకపోయినా ఎర్ర రక్త కణాలు నశించిపోతాయి కాబట్టి రక్తదానం చేయడమే మంచిది. మన శరీరంలో సహజంగా నశించిపోయేలా చేయటం కంటే నాలుగు నెలలకొకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు. నేడు వికారాబాద్ రక్త నిధి కేంద్రంలో మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి చౌదరి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తము అవసరం ఏర్పడుతుందని, సరైన సమయంలో రక్తం అందకపోవటం వల్ల ఏటా మనదేశంలో 12,000 మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా అని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు. క్యాన్సర్, సికిల్ సెల్, అనీమియా పీడితులు, గర్భిణీలు, ప్రమాద బాధితులు శాస్త్ర చికిత్స చేయించుకున్న వారికి అత్యవసర పరిస్థితులలో రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉంటుందని, 2021 లెక్కల ప్రకారం ఏడాదికి మనదేశంలో 1.5 కోట్ల యూనిట్ల రక్తం అవసరము అవుతుండగా ఒక కోటి పది లక్షల యూనిట్లు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని, మన దేశంలో జరుగుతున్న రక్తదానాలలో 84% దాకా స్వచ్ఛంద దాతలు నుంచే సేకరిస్తున్నారని రక్తదానముపై అవగాహన పెంచేందుకు ఎన్ని రకాలుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ పలు రకాల అపోహల కారణంగా ప్రతి 30 మందిలో ఒకరు మాత్రమే స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు.

# బీసీలపై వైసీపీ ప్రభుత్వానిది కపట ప్రేమ

**- మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎంఏ షరీఫ్**

**ఏలూరు :** బీసీలపై వైసీపీ ప్రభుత్వానిది కపట ప్రేమ అని మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు. శనివారం నాడు ఏలూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..." జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్‌లో పది శాతం కోత విధించారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీల ఓట్ల కోసం జగన్‌రెడ్డి మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు.

గత ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం 35 పథకాలను ప్రవేశపెడితే వాటిని రద్దు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిది. వైసీపీ పాలనలో జగన్ సామాజిక వర్గానికే పదవుల్లో పెద్దపీట వేశారు" అని ఎంఏ షరీఫ్ మండిపడ్డారు.

# రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

**నల్గొండ** నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం వద్ద పై ఓవర్ బ్రిడ్జి పైన శనివారం రోడ్డు ప్రమాదం హైదరాబాద్ - విజయవాడకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా బస్సులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తీ వివరాలు తెలియాల్సింది ఉంది.

# లారీ ఢీకొని దంపతుల దుర్మరణం

**విశాఖపట్నం** విశాఖ గాజువాక పరిధిలోని జాతీయరహదారి కూర్మన్నపాలెం వద్ద లారీ ఢీ కొని భార్య, భర్త దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. దువ్వాడ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని తెలిపిన వివరాల మేరకు. ద్విచక్ర వాహనం పై గాజువాక వైపు వెళ్తున్న భార్య, భర్త అదే దారిలో వెళ్తున్న ఆటో ను తప్పించే క్రమంలో కంటైనర్ లారీ బలంగా ఢీ కొనడంతో లారీ చక్రాలకింద పడి నుజ్జునుజ్జయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.

# ఎమ్మెల్యే రాచమల్లు అనుచరుడిపై హత్యాయత్నం

**కడప** కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అనుచరుడు బెనర్జీపై హత్యాయత్నం జరిగింది. నగర నడిబొడ్డున గాంధీ రోడ్డులోని మెడినోవా ఆసుపత్రి సర్కిల్ ప్రధాన రోడ్డుపై కత్తులతో దాడి చేశారు.

ఈ దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎస్సై నర్సయ్యకు కూడా గాయాలయ్యాయి.ఇవాళ మధ్యాహ్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎమ్మెల్యే అనుచరుడు బెనర్జీకి భరత్ వ్యక్తికి ఘర్షణ జరిగింది. ఈ వివాదం కాస్త కత్తిపోట్లకు దారితీసింది. బెనర్జీపై భరత్ కత్తితో దాడి చేశాడు. ఈ ఘర్షణను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎస్ఐ నరసయ్యకు కూడా గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన బెనర్జీని గాంధీ రోడ్డులోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దాడి చేసిన భరత్ సంఘటన స్థలం నుంచి ద్విచక్ర వాహనంలో పరారైనట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా అర్జున్ కూతురి
# ఎంగేజ్‌మెంట్



ప్రస్తుతం ఇండస్ట్రీలో పెళ్లి భాజాలు మోగుతున్నాయి. త్వరలో వరుణ్-లావణ్య త్రిపాఠీలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కానుండగా.. తాజాగా మరో సినీ సెలబ్రెటీ జంట పెళ్లి బంధంతో ఒక్కటి కానుంది. యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా పెద్ద కూతురు ఐశ్వర్య.. తమిళ నటుడు తంబీ రామయ్య కొడుకు, ఉమాపతి రామయ్యతో ఘనంగా ఎంగేజ్‌మెంట్ జరుపుకుంది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట అక్టోబర్ 27న చెన్నైలో అంగరంగ వైభవంగా నిశ్చితార్థపు వేడుక జరుపుకున్నారు. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు అత్యంత సన్నిహితులు హాజరయ్యారు.

ప్రస్తుతం వీరి ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.అర్జున్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ రియాలిటీ షోలో ఉమాపతి పాల్గొనడంతో ఇరు కుటుంబాల మధ్య పరిచయం ఏర్పడిందట. ఈ క్రమంలో ఉమాపతి, ఐశ్వర్య మధ్య ప్రేమ చిగురించింది. ఇక ఇదే విషయాన్ని ఇంట్లో చెప్పడంతో వాళ్లు కూడా అంగీకరించారు. తంబీ రామయ్య తమిళంలో పేరున్న నటుడు. వందలాది సినిమాల్లో.. పెద్ద పెద్ద స్టార్ హీరోలతో నటించాడు. ఇక ఉమాపతి రామయ్య కూడా తమిళంలో నటుడిగా కొనసాగుతున్నాడు. హీరోగా ఉమాపతి రామయ్య నాలుగు సినిమలు చేశాడు. ఇక ఐశ్వర్య సర్జా మనకు సుపరిచితమే. ఆ మధ్య విశ్వక్ సేన్‌తో అర్జున్ ప్లాన్ చేసిన సినిమాలో హీరోయిన్‌గా ఐశ్వర్యనే నటించింది. వీళ్లకు సంబంధించిన కొన్ని సీన్ల షూటింగ్ కూడా పూర్తయింది. అయితే విశ్వక్‌కు, అర్జున్‌కు మధ్య విభేదాలు రావడంతో అర్థాంతరంగా షూటింగ్ ఆగిపోయింది. విశాల్ హీరోగా నటించిన పట్టత్తు యానై సినిమాతో ఐశ్వర్య సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ధీరుడు పేరుతో ఈ సినిమ డబ్ అయింది. ఆ తర్వాత 5ఏళ్లు గ్యాప్ తీసుకుని అర్జున్ దర్శకత్వం వహించిన ప్రేమ బరహా సినిమాలో నటించింది.

## ఖైదీ చిత్రానికి
# 40 ఏళ్లు

**- చిరంజీవి సినిమాల్లో కలెక్షన్ల స్టామిన**
**- ఖైదీ ప్రేక్షకుల గుండెల్లో ఎప్పుడూ బందీనే : చిరంజీవి**



చిరంజీవి సినీ చరిత్రలో 'ఖైదీ' సినిమాకు ప్రత్యేక స్థానం ఉంటుంది. అప్పట్లో వచ్చిన కల్ట్ క్లాసిక్ సినిమా ఇది. అప్పటి వరకూ కమర్షియల్ ఫార్మెట్ వేరు. ఈ చిత్రం తర్వాత కమర్షియల్ సినిమా లెక్క మొత్తం మారిపోయింది. టాలీవుడ్ కలెక్షన్ల లెక్కల రూపురేఖల్ని మార్చేసిన సినిమా ఖైదీ. చిరంజీవి సినిమాల్లో కలెక్షన్ల స్టామినా చూపించిన సినిమా ఇది. చిరంజీవి, మాధవి జంటగా ఎ.కోదండరామిరెడ్డి దర్శకత్వం వహించారు. సంయుక్తా మూవీస్ పతాకంపై ధనుంజయరెడ్డి, కె.నరసారెడ్డి, ఎస్.సుధాకరరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. 'ఖైదీ' చిత్రం 1983 అక్టోబర్ 28న విడుదలైంది. అంటే నేటికి ఈ చిత్రం విడుదలై నాలుగు దశాబ్ధాలు పూర్తయింది. ఈ చిత్రంతో చిరంజీవి అభిమానుల గుండెలో శాశ్వత ఖైదీగా నిలిచిపోయారు. బెయిల్ దొరకని 'ఖైదీ' లా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో బందీ అయిపోయారు. ఖైదీ చిత్రం 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చిరంజీవి ట్వీట్ చేశారు. 'ఖైదీ' చిత్రం నిజంగానే అభిమానుల గుండెల్లో నన్ను శాశ్వత 'ఖైదీ'ని చేసింది. నా జీవితంలో ఓ గొప్ప టర్నింగ్ పాయింట్ ఆ చిత్రం. ఆ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించిన తీరు ఎప్పటికీ మరువలేను.

ఖైదీ విడుదలై నేటికి 40 సంవత్సరాలైన సందర్భంగా ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆ చిత్ర దర్శకులు ఎ.కోదండరామిరెడ్డిగారిని నిర్మాతలు సంయుక్తా మూవీస్ టీమ్‌ని, నా కోస్టార్స్ సుమలత, మాధవి మొత్తం టీమ్‌ను అభినందిస్తూ, అంత గొప్ప విజయాన్ని మాకు అందించిన తెలుగు ప్రేక్షకులు అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని ట్వీట్‌లో చిరంజీవి పేర్కొన్నారు.

# శ్రీలీల లిప్‌లాక్ సినిమా ఏంటో తెలుసా?



శ్రీలీల ఇప్పుడు ఈ పేరు సౌత్ ఇండియా అంతటా మారుమ్రోగుతున్నది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఈ పేరు తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి వచ్చిన అతి కొద్ది సమయంలోనే టాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకుని తిరుగులేని అధిపత్యాన్ని చెలాయిస్తున్నది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా డజను సినిమాలను లైన్లో పెట్టింది. స్టార్ హీరోలు సైతం తన కాల్షీట్ల కోసం వేచి చూసేలా చేస్తు భారీ పారితోషకంతో వరుస ఆఫర్లతో దూసుకెళుతున్నది. శ్రీలీల సినిమాలో ఉంది అంటే దానికి ప్రేక్షకులను క్యూ కట్టేలా చేస్తున్నది. ఈ అమ్మడు దెబ్బకు అప్పడివరకు ఫుల్ బీజీగా ఉన్న పూజా హెగ్డే, రష్మిక మందన్న, రాశి ఖన్నాలు వేరే ఇండస్ట్రీల వైపు మళ్లేలా చేసిందంటే శ్రీలీల రేంజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అమెరికాలో పుట్టి పెరిగిన ఈ పదహారణాల అచ్చ తెలుగమ్మాయి తల్లితో కలిసి బెంగళూరులో నివాసం ఉంటూ తన 16వ ఏటనే సినిమాలోకి అడుగుపెట్టింది. కన్నడలో రెండు సినిమాలు చేసి తెలుగులో సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్‌కు జోడీగా ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు పర్యవేక్షణలో పెళ్లిసందడి చిత్రంతో 2019లో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయింది. ఆ తర్వాత 2021లో మాస్ మహారాజ రవితేజకు జతగా చేసిన ధమాకా బ్లాక్‌బస్టర్ కావడంతో ఇక ఈ ముద్దుగుమ్మకు వెను తిరిగి చూడాల్సిన అవసకరం లేకుండా పోయింది. వరుసబెట్టి బాలకృష్ణ, పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, రామ్, నితిన, వైష్ణవ్ తేజ్ వంటి స్టార్ హీరోల సినిమాలలో నటించేసి, మరో అరడజను సినిమాలను లైన్లో పెట్టింది. ఇందులో రామ్‌తో చేసిన స్కంద (రానెజీనిటజీ), బాలకృష్ణతో చేసిన భగవంత్ కేసరి విడుదల కాగా మరో నాలుగు సినిమాలు నెలకోటి చొప్పున థియేటర్లలోకి రానున్నాయి. అయితే ఇప్పటివరకు తన నటన, డ్యాన్సులతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్న ఈ బామ్మ ఆదికేశవ సినిమా లోని లీలమ్మో సాంగ్ రిలీజ్ కార్యక్రమంలో పాల్గొనగా అక్కడ ఓ రిపోర్టర్ తెలుగులో లిప్‌లాక్ చేయాల్సి వస్తే ఏ హీరోతో చేస్తారని అడగ్గా నేను ఎప్పటికీ సినిమాల్లో లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్లు చేయనని చేస్తే నా భర్తతోనే చేస్తానంటూ ఖరాకండీగా చెప్పింది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతున్నది. అయితే ఈ స్టేట్మెంట్‌పై పలువురు నెటిజన్స్ స్పందిస్తూ 2019లో కన్నడలో విడుదలైన కిస్ (తెలుగులో లవ్ యూ ఇడియట్) అనే సినిమాలో ఆ చిత్ర హీరో విరాట్‌తో శ్రీలీల (రాతీవవఒవవశ్రీజీ) లిప్‌లాక్ చేసిందని, అప్పుడే ఈ ముద్దు సీన్లలో నటించి ఇప్పుడు ఇలా మాట్లాడడం ఎందుకంటున్నారు. అయితే ఈ క్రమంలోశ్రీలీల ఓ సినిమాలో ముద్దు సన్నివేశంలో చేసిన విషయం చాలా మందికి తెలియదంటూ ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది.





## అంతా తమనే
# చేశాడు

**గుంటూరు కారంలో ఎన్నో విశేషాలు**

మహేశ్ బాబు 'గుంటూరు కారం' చిత్రం ప్రారంభమైనప్పటి నుంచీ ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. హీరోయిన్ పూజాహెగ్డే బయటకు వెళ్లిపోయింది. తర్వాత తమన్ అవుట్ అన్నారు. కానీ తమన్ దానిపై క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమాకు ఆయన పని చేస్తున్నాడు. మూడో వ్యక్తి కెమెరామెన్ పి.ఎస్ .వినోద్ 50 శాతం చిత్రీకరణ పూర్తయ్యాక ఈ ప్రాజెక్ట్ వదిలి బయటకు వెళ్లారు. ప్రస్తుతం ఆ స్థానంలో మనోజ్ పరమహంస పనిచేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'గుంటూరు కారం' చిత్రం అవకాశం ఎలా వచ్చిందో తెలిపారు. "ఇన్నేళ్ల జర్నీల్లో అందరు హీరోలతో కలిసి చేస్తున్నావ్. మహేశ్ బాబు సినిమాకు ఎందుకు పనిచేయట్లేదు' అని సన్నిహితులు అడిగేవారు. అయితే ఈ చిత్రం నేను చేయడంతో వారందరికీ జవాబు దొరికినట్టే. కెమెరా గురించి అన్ని విషయాలు తెలిసిన వ్యక్తితో పనిచేయడం ఆనందంగా ఉంది. మహేశ్ బాబుతో పనిచేయడం సవాలే. 'గుంటూరు కారం' నుంచి పి.ఎస్. వినోద్ వైదొలగడానికి కారణమేంటో నాకు తెలీదు. నిఖిల్ హీరోగా నా మిత్రుడు భరత్ కృష్ణమాచారి 'స్వయంభూ' సినిమా తెరకెక్కిస్తున్నారు. 'లియో' తర్వాత నేను పనిచేయాల్సిన సినిమా కూడా అదే. నాకు మంచి మిత్రుడు అయిన తమన ఓ రోజు ఫోన చేసి 'గుంటూరు కారం' సినిమాకి పనిచేయాలన్నారు. నేను నా కమిట్‌మెంట్స్ గురించి చెబితే 'అదంతా మేం చూసుకుంటాం. ఇది చాలా ముఖ్యమైన సినిమా. తప్పకుండా రావాలి' అని అన్నారు.

# ఓటమి భయంతో కిషన్ రెడ్డి పోటీ నుంచి తప్పుకున్నారా.?

- నియోజకవర్గం బిజెపి పార్టీ తరఫున పోటీ చేసేందుకే భయమా.?
- పొత్తులో భాగంగా అంబర్ పేట నియోజకవర్గం బిజెపి పార్టీ జనసేనకు అప్పగిస్తున్నారా
- కాలేరు వెంకటేష్ వ్యూహంతో ప్రతిపక్ష పార్టీలు అయోమయం
- అంబర్ పేట నియోజకవర్గంలో బిజెపి పార్టీకి బలం లేదా.?
- కాలేరు వెంకటేష్ పై పోటీ చేయడానికి బిజెపి పార్టీ నాయకులు కు భయం ఎందుకు.?



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** అంబర్ పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఎదురులేదని 2018 ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి కిషన్ రెడ్డి పై కాలేరు వెంకటేష్ గెలిచినప్పటి నుండి అంబర్ పేట నియోజకవర్గం పై పట్టు సాధించారు. ఎంతమంది ప్రత్యర్థులు కాలేరు వెంకటేష్ కి టికెట్ రావద్దని అధిష్టానం వద్ద మొరపెట్టుకున్న అధిష్టానం అందరి మాటను పక్కనపెట్టి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్పేట నియోజకవర్గం నుంచి కాలేరు వెంకటేష్ కు టికెట్ కేటాయించడం అంటే కాలేరు వెంకటేష్ బలాన్ని బలగాన్ని తన ప్రత్యర్థులకు కూడా ఊహించని విధంగా నియోజకవర్గంపై కాలేరు వెంకటేష్ పట్టు సాధించారని ప్రభుత్వ పథకాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేశాడని ఎలాంటి సమస్య ఉన్నా కూడా నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కి తెలియజేస్తే సమస్యను పరిష్కరించడంలో ముందుంటాడని బీఆర్ఎస్ పార్టీలో అసమతి నేతలు కాలేరు వెంకటేష్ పై అధిష్టానానికి అనేక ఫిర్యాదులు చేసిన అధిష్టానం సర్వేలు చేపించుకొని అంబర్ పేట నియోజకవర్గం లో ప్రతిపక్షాలకు దీటుగా నిలబడి గెలిచే నాయకుడు ప్రజా బంధువు, ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండే నాయకుడు కాలేరు వెంకటేష్ అని అధిష్టానం గుర్తించి టికెట్ కేటాయించడం జరిగింది.

## ఓటమి భయంతో కిషన్ రెడ్డి తప్పన్నారా.?

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అంబర్ పేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని బిజెపి నాయకులు భావించిన తాను మాత్రం పోటీ చేయనని అధిష్టానానికి చెప్పి పోటీ నుంచి తప్పించుకున్నారని కాలేరు వెంకటేష్ పై పోటీ చేసి ఓడిపోతే పార్లమెంట్ ఎన్నికల్లో తనకు టికెట్ వస్తుందో రాదో అన్న భయంతో కిషన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల నుండి తప్పుకున్నారని కాలేరు వెంకటేష్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారని ప్రజా సమస్యను తీర్చడంలో ముందుంటున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ



పథకాలను ప్రజలకు అందించడంలో తనకు సాటి ఎవరూ లేరని నియోజకవర్గంలోని ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవడంతో పాటు నేరుగా సమస్యలను తనకే తెలపాలని ప్రజలతో మమేకమై కాలనీ అధ్యక్షులతో యువజన సంఘాలతో సత్సంబంధాలను పెంచుకొని తనకంటూ బలాన్ని బలగాన్ని ఏర్పరచుకొని అంబర్ పేట నియోజకవర్గం పై కాలేరు వెంకటేష్ పట్టు సాధించారు. కాలేరు వెంకటేష్ ను అసెంబ్లీ ఎన్నికల్లో ఎదుర్కోవడం కష్టమని భావించిన కిషన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల భరినుండి తప్పుకున్నాడని జనసేన పార్టీతో పొత్తులో భాగంగా అంబర్ పేట నియోజకవర్గం ఆ పార్టీకి అప్పజెప్పాలన్న ఆలోచనలో కిషన్ రెడ్డి ఉన్నట్టు బిజెపి పార్టీలో గుసగుసలాడుతున్నారు.

# బీసీలు అంటే కేసీఆర్‌కు చిన్నచూపు

**- బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కంటతడి పెట్టుకున్నా: ఈటల రాజేందర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బడుగు వర్గాలకు అధికారం రాకుండా అడ్డుకున్న చరిత్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు. దళిత, గిరిజన, మైనార్టీ బిడ్డలను దేశ రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదేనని చెప్పారు. బీసీలు అంటే కేసీఆర్ కు చిన్నచూపు, చులకన భావం అని దుయ్యబట్టారు. అందరినీ మోసం చేసి కేసీఆర్ కుటుంబం తెలంగాణను పాలిస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీ వివక్ష చూసి చాలా సార్లు కంటతడి పెట్టుకున్నానని తెలిపారు. అణగారిన వర్గాలను కాంగ్రెస్ కూడా చిన్నచూపు చూసిందని విమర్శించారు. ఎంత మంది బీసీలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు టికెట్లు ఇచ్చాయని ప్రశ్నించారు. కానీ బీజేపీ మాత్రం 40 టికెట్లను కేటాయించబోతోందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే బీజేపీకి మద్దతు పలకాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని అన్నారు

# సామాన్యులకు గుదిబండగా నిత్యావసరాలు

**- పెరుగుతున్న ఉల్లిగడ్డ ధరలు - ఢిల్లీలో కిలో ఉల్లిగడ్డ ధర రూ. 80**



**న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్)** :ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు చుక్కలు చూస్తున్నారు. వాటికి ఉల్లిగడ్డ కూడా తోడవడంతో వంటింట్లో పొయ్యి వెలిగించాలంటే ఆలోచిస్తున్నారు. మొన్నటిదాగా కిలో రూ.20–30 పలికిన కిలో ఉల్లిగడ్డ ధర ఢిల్లీలో ఇప్పుడు ఏకంగా రూ.80కి పలుకుతున్నది. ఈ రోజు ఐదు కిలోలకు రూ.350కి చేరిందని ఘాజీపూర్ కూరగాయల మార్కెట్‌లోని ఓ ఉల్లిగడ్డ వ్యాపారి చెప్పారు. నిన్న అది రూ.300లు ఉందని చెప్పారు. అంతముందు రోజు రూ.200గా ఉండేదని తెలిపారు. వారం రోజులుగా ఉల్లిగడ్డ ధరలు పెరుగుతూ వస్తున్నాయని చెప్పారు. ఉత్పత్తి తక్కువగా ఉండటమే దీనికి కారణమన్నారు. రానున్న రోజుల్లో ఉల్లిగడ్డల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మరో వ్యాపారి చెప్పారు. నవరాత్రి ముందు రూ.50గా ఉన్న కిలో ఉల్లిగడ్డ ధర ఇప్పుడు రూ.70 చేరిందన్నారు. తమకే రూ.70కి పడుతుండటంతో వినియోగదారులకు రూ.80కి అమ్ముతున్నామని చెప్పారు. గతంలో కిలోకు రూ.30 నుంచి 40 మధ్య ఉందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే కిలో రూ.100కు చేరుతుందని తెలిపారు. ఉల్లిగడ్డతోపాటు టమాట ధరలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. గతంలో కిలోకు రూ.20గా ఉన్న టమాట.. ప్రస్తుతం రూ.40 నుంచి 45 పలుకుతుందని చెప్పారు. ఇలాగే పెరుగుతూపోతే రూ.70 వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు.

# 60 ఏళ్ల పాపాన్ని కడిగాం, అభివృద్ధిన్ని చూసి ఓటేయండి మాధవరం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కూకట్పల్లి నియోజకవర్గంలో కారు జోరుగా దూసుకుపోతుంది.నిన్న శనివారం బోయిన్ పల్లిలో తెలంగాణ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భారసా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూకుట్ పల్లి నియోజకవర్గం ప్రజల బాధలు వర్ణనాతీతం.ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కాని భారత రాష్ట్ర సమితి మాత్రం అందరికీ అతీతంగా గులాబీ బాస్ సిఎం కేసిఆర్ ఆశీర్వాదంతో కూకుట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న తొమ్మిది డివిజన్లు దశల వారీగా మౌళిక సమస్యలపై ఫోకస్ చేస్తూ నూటికి నూరుశాతం కాకపోయినా తొంభై శాతం అభివృద్ధి చేశామని భారసా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.గతంలో అత్యధిక ఏళ్లు పరిపాలన అందించిన కాంగ్రెస్ ఇప్పుడు పార్టీలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వకుండాప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, అదిగాక గతంలో దివంగత నేత ఖైరతాబాద్ ఎమ్మెల్యే పి.జనార్ధన్ రెడ్డి వెయ్యిల మంది మహిళలతో మంచినీళ్ళు కోసం రోడ్లు ఎక్కిన విషయం మనం ఇప్పటికి మర్చిపోలేదన్నారు.కానీ ప్రస్తుతం తెలంగాణ సర్కార్ సిఎం కేసిఆర్ నాయకత్వంలో కూకుట్ పల్లి నియోజకవర్గంలోతొమ్మిది రిజర్వ్ ట్యాంక్ లు ఏర్పాటుతో మంచి నీళ్ల సమస్య పూర్తి స్థాయిలో పాలద్రోలింది.భవిష్యత్తులో బాలానగర్ నుంచి ఫతేనగర్ లో కొత్తగా అండర్ పాస్ నిర్మాణం చేపట్టబోతున్న విషయాన్ని సభ ముఖంగా ఎమ్మెల్యే వెల్లడించారు.అలాగే"నేను పక్క లోకల్"అంటూ స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిని అనిస్పష్టం చేశారు.రెండు జాతీయ పార్టీలకు స్థానిక నేతలు కానరాక స్థానికేతరులకు టికేట్లు ఇస్తున్నారు.ఢీల్లీ బాసులు చేసే మోసాలకు గల్లీకార్యకర్తలు ఎంతో మనోవేదనచెందుతున్నారు.కానీ భారసా పార్టీ కార్యకర్తలు అంటే నిబద్ధత కలిగిన సైనికులా నిలుస్తున్నారు.అందుకే ప్రజలు మోసపోకుండా,ఇతర పార్టీలకల్లబొల్లి మాటలకు బలి కావదన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బిఆరెఎస్ పార్టీనిగెలిపించాలని మాధవరం కృష్ణారావు కోరారు.తొమ్మిదేళ్లపరిపాలనలో "నో కర్ఫ్యూ నోమతవిద్వేశాలు"లా అండ్ ఆర్డర్ పూర్తి కంట్రోల్ లో పెట్టిన సిఎం కేసిఆర్.ఇలా ఒక్కొక్క రోజు ఒక డివిజన్ లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్, బిజెపిని ఎండకడతు దుమ్మెత్తిపోస్తున్నారు. కృష్ణారావు,మొన్న బాలానగర్ డివిజన్ లో కూడా ఇదే స్థాయిలో ధ్వజమెత్తారు. బాలానగర్ డివిజన్ బూత్ స్థాయి కార్యకర్తలు సమావేశం లో పాల్గోన్న శాసనసభ్యులు మాధవరం కృష్ణరావు. ఆయన మాట్లాడుతూ 60యేండ్ల పరిపాలనలో ఏ ఒక్క రోజు కూడా బాలానగర్ ప్రజలను పట్టించుకోలేదని ఆరోపించారు,బడుగు బలహీన కుటుంబాలకు చెందినవారు చిన్నతరహా,కుటీరా పరిశ్రమల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు.గత ప్రభుత్వాల పాలనలో చాంతాడంత పెరిగిన పాపాన్ని గత 9ఏళ్లల్లో దశల వారిగా శుభ్రం చేస్తూ వస్తున్నామని ఎంకేఆర్ తెలిపారు.గులాబీ బాస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బాలానగర్ వాసులకు ఆసరాగా నిలిచాయి. ఎన్నో ఏళ్ళ బాలానగర్ ట్రాఫిక్ సమస్య ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి 400కోట్లు వెచ్చించి ప్లై ఓవర్ నిర్మించిన ఘనత




బీఆర్ఎస్ కే దక్కింది. బాలానగర్ డివిజన్ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వంకు సంబందించిన సంస్థల వల్ల రహదార్ల వేడెల్పు చేసే సందర్భంలో ఎన్నో సమస్యలను సృష్టించినా పదులు సార్లు లేఖలు రాసి ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేసిన విషయంవిధితమే.స్థానిక ఇందిరా నగర్ వాసులకు రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు విద్యుత్ సదుపాయాలు కల్పించడం వంటి చరిత్రాత్మకమైన పనులు సంకల్ప బలంతో సీఎం కెసిఆర్ సహకారంతో పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కొత్త బిచ్చగాళ్ళు రావడం సంప్రదాయమేని,చేసిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, అలాగే ఓటు అడిగే నైతిక హక్కు మనకే ఉందని తెలిపారు. స్థానిక సామాజిక భవనంలో మౌలిక వసతులు కల్పించడం 24 గంటల విద్యుత్ తో పాటు మంచినీళ్లు ఇతర మౌళిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు సమస్యలు పట్టుంచుకొని కాంగ్రెస్,బీజేపీ ఇప్పటి వరకు అభ్యర్థులను కరారు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.మల్కాజిగిరి ఎంపి గా ప్రాతినిధ్యం వహిస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఎన్ని బస్తీలు, ఎన్ని కాలనీలు ఉన్నాయో తెలుసా? స్థానిక ఓటర్లు ఎంత మంది, వారి సమస్య లు తెలియని కాంగ్రెస్ నాయకులు బీఆర్ ఎస్ తో పోటీనా అని ఏద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రములో ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు, తెలంగాణ సర్కార్ ప్రతిష్టా త్మకంగా పథకాలు



అందచేస్తుందని , ప్రజలు మన్ననలు పోంది హ్యాట్రిక్ తో పాటు అత్యధిక మెజారిటీని సాధిస్తామని ఆశా భావం వ్యక్తం చేశారు.

## ముద్దం ప్రచారం..

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో భవానీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రెండో రోజు పాదయాత్రకుశ్రీకారం చుట్టారు.ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోస్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ నేతృత్వంలో ప్రచారాన్ని ముమ్మరం చేసిన బిఆరెఎస్ సినియర్ నాయకులు, కార్యకర్తలు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటూ వరుసలతో నవ్వులపూవ్వులు కురిపిస్తున్న ముద్ధం నర్సింహా యాదవ్. అన్నా నమస్తే అంటూ నీ ఓటే కాదు ఇంటిల్లి పాధి ఓట్లన్ని బీఆర్ఎస్ కు వేసి ఎమ్మెల్యే కృష్ణరావును అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

పాదయాత్రలో అలసిన నాయకులకు, కార్యకర్తలకు స్వయంగా తన చేతులతో "టీ"తయారు చేసి అందరికీ అందజేశారు.అన్న "టీ"బాగుంది అంటూ పొగడ్తలతో ముంచెత్తారు భారసా నేతలు.ప్రచారంలో భాగంగా భవానీ నగర్, ఎల్బీనగర్, టీచర్స్ కాలనీలో కాలనీ ప్రెసిడెంట్లను, మహిళలను కలిసి గతానికి ఇప్పటికి తేడా గమనించండి అలాగే అభివృద్ధి జరిగింది కేవలం భారసా హయాంలో మాత్రమే అని గుర్తు చేశారు కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్.స్థానిక బిఆరెఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి గోడ పై పార్టీ స్టిక్కర్లు అంటించి జై తెలంగాణ..జై జై తెలంగాణ.. అంటూ నినాదాలు చేస్తూ ముందు సాగారు.ఈ కార్యక్రమంలోబోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ రావు,కూకట్పల్లి మైనార్టీ అధ్యక్షులు ఇజాజ్,డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, ఎస్సి సెల్ ఇంచార్జ్ బుర్రి యాదగిరి,జనరల్ సెక్రటరీ హరినాథ్,ఉదయరాణి,లలిత,ఉమా,మట్టి శీను,కూకట్పల్లి కార్మిక విభాగం కార్యదర్శి సి హెచ్ పోచయ్య కుర్మ , ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588